

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



ఎంఎస్ఎంఈలపై త్వరలో కొత్త పాలసీ

8



# వరద కాదు.. విలయం!

## జాతీయ విపత్తుగా పరిగణించండి

2

- దీనిని.. సాధారణ వరదలా చూడొద్దు
- కృష్ణా బ్యారేజీ చరిత్రలో ఇదే ప్రథమం
- బ్యారేజ్ సామర్థ్యానికి మించి నీళ్లొచ్చాయి..
- అపార నష్టాన్ని చవిచూశాం..
- ప్రజలు, రైతులు కుదేలైపోయారు...
- నష్టాల గణనపై ఉదారత చూపండి..
- బాధితులను తిరిగి నిలబెట్టేలా.. సాయం
- కేంద్ర బృందానికి సీఎం చంద్రబాబు విజ్ఞప్తి
- ప్రభుత్వ సహాయక చర్యలు ప్రశంసనీయం
- క్షేత్రస్థాయిలో భారీ నష్టాలను పరిశీలించాం
- ఉదార సాయానికే కేంద్రానికి నివేదిస్తాం
- సీఎంకు స్పష్టం చేసిన కేంద్ర బృందం

రాష్ట్రంలో భారీ వర్షాలు, వరదల కారణంగా ఊహించని విపత్తు తలెత్తి... అపార నష్టాన్ని, కష్టాన్ని కలిగించింది. ప్రజలను ఆదుకునేందుకు కేంద్రం ఉదారత చూపాలి. రాష్ట్రం ఎదుర్కొన్న విపత్తును సాధారణ విపత్తులా, గతంలో వచ్చిన వరదల్లా చూడకండి. దీన్నొక జాతీయ విపత్తుగా పరిగణించాలి. రికార్డుస్థాయి వర్షాలు, ఆకస్మిక వరదలు ప్రజల జీవితాలను అతలాకుతలం చేశాయి. ఆస్తులకు తీవ్ర నష్టం వాటిల్లింది. పంటలు నీట మునిగి రైతులు కుదేలయ్యారు. తాగడానికి నీళ్లు, తినడానికి తిండి లేక ప్రాణభయంతో వరద బాధితులు తీవ్ర క్షోభ అనుభవించారు. ప్రజలను తిరిగి నిలబెట్టేలా సాయం చేయాలని కేంద్రానికి సిఫార్స్ చేయండి. రెండురోజుల వ్యవధిలో 50 సెంటీమీటర్ల వర్షం కురిసింది. కృష్ణా బ్యారేజీ చరిత్రలో ఇంత పెద్ద వరద ఎప్పుడూ రాలేదు. బ్యారేజ్ గరిష్ఠ సామర్థ్యం 11.9 లక్షల క్యూసెక్కులైతే.. వచ్చిన వరద 11.43 లక్షల క్యూసెక్కులు. ఇది దృష్టిలో పెట్టుకుని కేంద్రానికి నష్టాల గణన నివేదికలవ్వమని కోరుతున్నా.

-సీఎం చంద్రబాబు నాయుడు

### పొలిటికల్ పెన్‌కౌంటర్



జైలులోవున్న నందిగం సురేష్‌ను జగన్ వెళ్లి పరామర్శించడమేదో నేరమైనట్టు పాలకపక్ష పార్టీ నేతలు గావుకేకలు పెడుతున్నారు. ఒక ముద్దాయిని చూడటానికి జైలుకు వెళ్లారని చంద్రబాబు కామెంట్ చేశారు. ఒక దళిత నేతను వైఎస్ జగన్ పరామర్శిస్తే.. అంత చులకనా?

అర్థంటుగ దళితకార్డు
అటక దులిపి తీస్తున్నరు!
ఆ జాతికి ఫ్యానుగాళ్లె..
అసలు సిసలు విలన్లు...!?

దళితుడనే ఉసురుతీసి
డెలివరీకి ఇచ్చినారు..!
దళితబిడ్డ గ్యాంగురేప్పు..
దోషులనే ఇడిసినారు..!!

మాస్కడుగుటె నేరమని
ముక్కుమూసి సంపినారు!
ఫ్యానుగాళ్ల పొగరులోన
ఊపిరాగె.. సుధాకరు!!

చట్టానికి న్యాయానికి
జాతిబేధముండదుగా
అది కూడా తెలియనిదా..
తెలివిలేని.. మేరుగ!!

-మహాదేవ

## జగన్ అనాలోచిత నిర్ణయాలు

# లోకేష్ దిద్దుబాటు చర్యలు



3

- కనీస అవగాహన లేకుండా ఒకేసారి వెయ్యి స్కూళ్లలో సీబీఎస్ఈ విధానం
- బోధనకు టీచర్లు లేకుండానే ప్రచారం కోసం నాడు వైసీపీ ప్రభుత్వ హడావిడి నిర్ణయం
- ఇంటర్నల్ అసెస్మెంట్‌లో విస్తుపోయే నిజాలు
- 90 శాతం విద్యార్థులు ఫెయిల్
- విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా మంత్రి లోకేష్ కీలక నిర్ణయం
- ఆ 1000 స్కూళ్లలో టెన్త్ విద్యార్థులు స్టేట్‌బోర్డు విధానంలో పరీక్షలు రాసే వెసులుబాటు
- 2025-26 విద్యాసంవత్సరంలో సిక్స్ నుండే పరీక్షా విధానంలో మార్పులు తీసుకొచ్చి విద్యార్థుల సామర్థ్యం పెంచే విధంగా చర్యలు



4

## సీతారాం ఏచూరి కన్నుమూత

- ఊపిరితిత్తుల వ్యాధితో ఢిల్లీ ఎయిమ్స్‌లో తుదిశ్వాస
- తెలుగు కుటుంబంలో పుట్టి సీపీఎంలో అగ్రస్థానానికి
- జీవితం మొత్తం ప్రజాపోరాటాలకే అంకితం
- వామపక్ష మేధావిగా జాతీయస్థాయిలో గౌరవం

### రాజీలేని పోరాటయోధుడు

- చంద్రబాబు నివాళి

4

### ఆయన జీవితం.. ఉద్యమాలకంకితం

- మంత్రి లోకేష్

4



12

### పారిశుద్ధ్య పనులు దాదాపు పూర్తి

మంత్రి నారాయణ వెల్లడి



12

### బుడమేరు గట్లు మరింత పటిష్టం

మంత్రి నిమ్మల స్పష్టం



12

### విద్యకు ఎన్డీయే అధిక ప్రాధాన్యత

మంత్రి డోలా వెల్లడి

చైతన్యరథం

# రైతు భాగస్వామ్యంతో ఎంఎస్ఎంఈ పార్కులు

- సాధ్యాసాధ్యాలపై కసరత్తు చేయాలన్న సీఎం చంద్రబాబు
- గ్రామాల్లో సూక్ష్మ, చిన్న పరిశ్రమల ఏర్పాటుకు ప్రోత్సాహం
- వ్యవసాయ ఉత్పత్తులకు ఆహార శుద్ధితో విలువ పెంపు
- ఎంఎస్ఎంఈ, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖలపై సీఎం సమీక్ష



అమరావతి (చైతన్య రథం): సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల శాఖ, ఆహార శుద్ధి పరిశ్రమల శాఖపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ శాఖల్లో ఉన్న పరిస్థితులపై రివ్యూ చేసి... పలు సూచనలు, ఆదేశాలిచ్చారు. ఉపాధి కల్పనలో కీలకమైన ఎంఎస్ఎంఈల అభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిచ్చి చేయూతనిస్తుందని సీఎం అన్నారు. ప్రభుత్వంనుంచి తగు ప్రోత్సాహమందిస్తే ఈ రంగం ద్వారా మంచి ఫలితాలు సాధించవచ్చని సీఎం సూచించారు. అనేక సవాళ్లతో దెబ్బతిన్న ఈ రంగాన్ని సరికొత్త విధానాల ద్వారా మళ్లీ గాడిన పెడతామని ముఖ్యమంత్రి అన్నారు. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ఎంఎస్ఎంఈ పార్కులను త్వరతిగతిన పూర్తి చేసి... వసతులు, సౌకర్యాలు కల్పించి పరిశ్రలమ ఏర్పాటును వేగవంతం చేస్తామన్నారు. ఆయా ప్రాంతాల్లో రైతుల భాగస్వామ్యంతో వారే ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటు చేసుకునే అంశంపై కసరత్తు చేయాలని సీఎం అన్నారు. భూములు కలిగిన రైతులు, ప్రైవేటు భాగస్వామ్యంతో సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల కోసం పార్కులు ఏర్పాటు చేసుకునే విధానాన్ని అమల్లోకి తేవాలని సూచించారు. రాజధానిలో ఎలాగైతే రైతు భాగస్వామ్యంతో వారికి లబ్ది చేకూర్చామో... అదేతరహా విధానాన్ని ఎంఎస్ఎంఇ పార్కుల ఏర్పాటులోనూ అవలంబించాలన్నారు. పూణెవంటిచోట్ల ఇలాంటి విధానం అమల్లో ఉందని అధికారులు చెప్పగా.... అలాంటి విధానాలను పరిశీలించి రాష్ట్రంలో మెరుగ్గా అమలు చేయాలని సీఎం అధికారులకు సూచించారు. పరిశ్రమల ఏర్పాటులో అర్థంలేని నిబంధనలు తొలగించాలని, సులభంగా అనుమతులు ఇవ్వాలని సీఎం ఆదేశించారు. నిర్దేశించిన సమయంలో పరిశ్రమల ఏర్పాటుకు ఏ అధికారైనా.. విభాగమైనా అనుమతి ఇవ్వకపోతే.... ఆటోమేటిక్‌గా అనుమతులు పొందే విధానాన్ని అమల్లోకి తేవాలన్నారు. ప్యాకింగ్, డిజిటల్ కామర్స్, మార్కెటింగ్ సదుపాయాలు కల్పిస్తే..... చిన్న పరిశ్రమల ఉత్పత్తులకు డిమాండ్ లభిస్తుందన్నారు. డ్వాక్రా సంఘాలవంటి వాటిని ఎంఎస్ఎంఇలతో అనుసంధానించాలని, వారిని ప్రోత్సహించాలన్నారు. ఎప్పటి నుంచో పెండింగ్‌లోవున్న పరిశ్రమల ఇన్సెంటివ్స్‌ను ఇవ్వాల్సిన అవసరముందని... దానిపై కసరత్తు చేయాలని అధికారులకు సూచించారు. సాంకేతికత ద్వారా ఉత్పత్తి సామర్థ్యం పెంచేలా అధికారులు కార్యచరణ అమలు చేయాలన్నారు. ఆటోనగర్లను మోడ్రనైజేషన్ చేయాలని, ఎలక్ట్రిక్ వెహికిల్స్‌కు సర్వీస్ అందించే విధంగా నైపుణ్యం పెంచాలని సీఎం అన్నారు. ప్రస్తుతం నిర్మాణంలోవున్న 7 క్లస్టర్లను పూర్తి చెయ్యాలన్నారు. ఎంఎస్ఎంఈకి క్రెడిట్ గ్యారెంటీకి రూ.100 కోట్లు కేటాయిస్తామని సీఎం తెలిపారు. విశ్వకర్మవంటి కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా వ్యాపారులకు రుణాలు, ప్రోత్సాహకాలు, శిక్షణ అందేలా చూడాలన్నారు.

### ఆహార శుద్ధి పరిశ్రమకు రాష్ట్రంలో అపార అవకాశాలు

రాష్ట్రంలో ఆహారశుద్ధి రంగంపై సీఎం సమీక్ష నిర్వహించారు. ఫుడ్ ప్రాసెసింగ్‌కు రాష్ట్రంలో అపార అవకాశాలు, అనువైన పరిస్థితులు ఉన్నాయని ముఖ్యమంత్రి అన్నారు. హార్టికల్చర్, ఆక్వాకల్చర్ ఉత్తత్తులకు... ఆహార శుద్ధి పరిశ్రమ ద్వారా ఆదాయాలు పెరుగుతాయని సీఎం అన్నారు. రైతులు తాము పండించే పంటలకు వాళ్లే వాల్యూ ఎడిషన్ ఇచ్చుకునే పరిస్థితి కల్పించేలా పాలసీ తీసుకురావాలని సీఎం సూచించారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించే పంటలకు ఎక్కువ డిమాండ్ ఉంటుందని.... వాటిని ప్రోత్సహించాలని సీఎం అన్నారు. ఆయా ప్రాంతాల్లో పండే టమాటా, మ్యాంగో, మిరప, పసుపు, ఆక్వా ఉత్పత్తులకు అక్కడే ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేస్తే రైతులకు మేలు జరుగుతుందన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ రంగాన్ని ఎంఎస్ఎంఈలతో అనుసంధానించి గ్రామాల్లో ప్రోత్సాహమిచ్చే విధంగా విధానాలు తీసుకురావాలని సీఎం అధికారులకు సూచిందారు. సమీక్షలో మంత్రులు, అధికారులు పాల్గొన్నారు.

# వరద కాదు.. విలయం!



- జాతీయ విపత్తుగా పరిగణించండి
- దీనిని.. సాధారణ వరదలా చూడొద్దు
- కృష్ణా బ్యారేజ్ చరిత్రలో ఇదే ప్రథమం
- బ్యారేజ్ సామర్థ్యానికి మించి నీళ్లొచ్చాయి..
- అపార నష్టాన్ని చవిచూశాం..
- ప్రజలు, రైతులు కుదేలైపోయారు...
- నష్టాల గణనపై ఉదారత చూపండి..
- బాధితులను తిరిగి నిలబెట్టేలా.. సాయం
- కేంద్ర బృందానికి సీఎం చంద్రబాబు విజ్ఞప్తి
- ప్రభుత్వ సహాయక చర్యలు ప్రశంసనీయం
- సర్కారుపై ప్రజలు నమ్మకంతో ఉన్నారు
- క్షేత్రస్థాయిలో భారీ నష్టాలను పరిశీలించాం
- ఉదార సాయానికే కేంద్రానికి నివేదిస్తాం
- సీఎంకు స్పష్టం చేసిన కేంద్ర బృందం

అమరావతి (చైతన్య రథం): రాష్ట్రంలో భారీ వర్షాలు,వరదల కారణంగా ఊహించని విపత్తు తలెత్తి... అపార నష్టాన్ని, కష్టాన్ని కలిగించిందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ప్రజలను ఆదుకునేందుకు కేంద్రం ఉదారత చూపాలని సీఎం కోరారు. వరద నష్టాలపై అంచనాల కోసం ఏర్పాటైన కేంద్రబృందం రాష్ట్రంలో రెండురోజులు పర్యటించింది. గురువారం సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబుతో సమావేశమైంది. సీఎం చంద్రబాబు మాట్లాడుతూ రాష్ట్రం ఎదుర్కొన్న విపత్తును సాధారణ విపత్తులా, గతంలో వచ్చిన వరదల్లా చూడవద్దన్నారు. రికార్డు స్థాయి వర్షాలు, ఆకస్మిక వరదలు ప్రజల జీవితాలను అతలాకుతలం చేశాయని... కేంద్రం ఉదారంగా ఆదుకునే విధంగా చూడాలని కేంద్ర బృందాన్ని కోరారు. ప్రజల ఆస్తులకు తీవ్ర నష్టం వాటిల్లిందని.... పంటలు నీళ్లలో మునిగి రైతులు కుదేలయ్యారని సీఎం అన్నారు. ప్రాణ, ఆస్తినష్టంతో పాటు... తాగడానికి నీళ్లు, తినడానికి తిండి లేక ప్రాణభయంతో వరద బాధితులు తీవ్ర క్షోభ అనుభవించారని సీఎం చెప్పారు. ప్రజలను తిరిగి నిలబెట్టేలా కేంద్రం సాయం చేసేలా చూడమని కేంద్రబృందాన్ని కోరారు. "రెండురోజుల వ్యవధిలో 50 సెంటీమీటర్ల వర్షం కురిసింది. కృష్ణా బ్యారేజీ చరిత్రలో ఇంత పెద్ద వరద ఎప్పుడూ రాలేదు. గరిష్టంగా 11.9 లక్షల క్యూసెక్కుల వరదకు అనుగుణంగా ప్రకాశం బ్యారేజీని నిర్మించారు. మొన్న కురిసిన వర్షాలకు 11.43 లక్షల క్యూసెక్కుల వరద వచ్చింది. ఇదే ఇప్పటి వరకు రికార్డుస్థాయి వరద. కృష్ణానదికి ఒకవేళ 14 లక్షల క్యూసెక్కుల వరద వస్తే పరిస్థితి ఏంటి? అనేది ఆలోచన చేయాల్సిన అవసరముంది. వరదల్లో ప్రజలు పడిన బాధలు చూసి చలించిపోయాం. మంత్రులు, అధికారులు అంతా క్షేత్రస్థాయిలో ఉండి పనిచేశారు. ప్రజలకు ధైర్యం ఇచ్చేందుకు విజయవాడలోనే ఉండి పనిచేశాం. కలెక్టర్ కార్యాలయాన్ని సచివాలయంలా చేసుకుని పనిచేశాం. సమస్త యంత్రాంగాన్ని రంగంలోకి దించి ప్రజలకు నమ్మకం కల్పించాం. అప్పటికప్పుడు డ్రోన్లు తెప్పించి ఆహారం సరఫరా చేశాం. సహాయక చర్యల కోసం కేంద్ర సాయం తీసుకున్నాం. సర్వశక్తులూ ఒడ్డాం. ఫైరింజన్లు పెట్టి రోడ్లు, ఇళ్లు క్లీన్ చేశాం. ముఖ్యమంత్రి నుంచి చిన్న ఉద్యోగి వరకు క్షేత్రస్థాయిలో ఉండి వరద సహాయక చర్యలను యుద్ధంలా చేపట్టాం. పెద్ద ఎత్తున పంటనష్టం సంభవించింది. నష్టపోయిన కౌలురైతులకు సాయమందేలా చూడాల్సిన అవసరముంది. రోడ్లు, ఇరిగేషన్ వ్యవస్థకు తీవ్ర నష్టం వాటిల్లింది. సర్వం కోల్పోయి కష్టాల్లోవున్న వరద బాధితులకు, రైతులకు మంచి ప్యాకేజీ ఇస్తే తప్ప తిరిగి కోలుకోలేరు. అందుకే సాధారణ విపత్తులా దీన్ని చూడవద్దని కోరుతున్నా" అని సీఎం కేంద్ర బృందానికి వివరించారు.

### బాధితుల్లో ప్రభుత్వంపట్ల నమ్మకం కనిపించింది

అనంతరం కేంద్ర బృందానికి నాయకత్వం వహించిన కేంద్ర హెూంశాఖ సంయుక్త కార్యదర్శి అనిల్ సుబ్రహ్మణ్యం వరద ప్రాంతాల్లో తమ బృందం జరిపిన పర్యటనకు సంబంధించి తమ అనుభవాలను ముఖ్యమంత్రికి వివరించారు. "ఇంతస్థాయి వరదలు, బాధలు అనంతరం కూడా ప్రజలు ప్రభుత్వంపై ఎంతో నమ్మకంతో ఉన్నారు. ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు వారికి సాంత్వన చేకూర్చాయి. ఇంత కష్టంలోనూ ప్రజల్లో ఎక్కడా ప్రభుత్వం పట్ల అసంతృప్తి, ఆగ్రహం కనిపించలేదు. తమకు ప్రభుత్వం న్యాయం చేస్తుంది, సాయం చేస్తుంది అనే నమ్మకం వారిలో ఉంది. డ్రోన్లవంటి వాటి ద్వారా ప్రభుత్వ సహాకయ చర్యలు ఎంతో వినూత్నంగా సాగాయి. భారీగా పంట నష్టం సంభవించింది. మౌలిక సదుపాయాల పరంగా తీవ్రం నష్టం జరిగిందని మాకు క్షేత్రస్థాయి పర్యటన ద్వారా తెలిసింది. బుడమేరు వరదలపై ప్రజలు తమ బాధలు చెప్పుకున్నారు. దాదాపు 60 ఏళ్ల తరువాత ఇలాంటి వరదలు వచ్చాయని ప్రజలు మాతో చెప్పారు. ఈ సమస్య నుంచి శాశ్వత పరిష్కారం చూపాలని ప్రజలు కోరారు" అని కేంద్రబృందం సమావేశంలో సీఎంకు తమ అనుభవాలు తెలిపింది. తమ పరిశీలనకు వచ్చిన అంశాలను కేంద్రం దృష్టికి తీసుకువెళ్లి తగు సాయమందేలా ప్రయత్నం చేస్తామని కేంద్ర బృందం ముఖ్యమంత్రి చంద్రబాబుకు స్పష్టం చేసింది.

ఇదిలావుంటే.. ముఖ్యమంత్రి చంద్రబాబుతో భేటీకి ముందు కేంద్ర బృందం గుంటూరు జిల్లాలో పర్యటించింది. భారీ వర్షాలు, వరద నష్టాలను అంచనా వేసి కేంద్రానికి నివేదిక ఇవ్వనున్నట్లు తమకు కలిసిన బాధితులకు వివరించారు. మంగళగిరిలో భారీ వర్షానికి నీటి మునిగిన చేనేత మగ్గాలను పరిశీలించి కార్మికులతో మాట్లాడారు. ప్రభుత్వంనుంచి ఎలాంటి పరిహారం ఆశిస్తున్నారని బాధితులను అడిగి తెలుసుకున్నారు. వారినుంచి వినతులు స్వీకరించారు. అనంతరం తాడేపల్లిలోని మహానాడు ప్రాంతాన్ని కేంద్ర బృందం, జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి పరిశీలించారు. కృష్ణమ్మ వరదకు మహానాడులోని సుమారు 800 ఇళు నీట మునిగాయని జిల్లా అధికారులు కేంద్ర బృందానికి తెలిపారు. వరద తగ్గిన తర్వాత తమ ప్రాంతంలో భారీగా బురద పేరుకొని దుర్గంధంతో పాటు దోమలు వ్యాపి చెందుతున్నాయని ప్రజలు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. రెండు రోజుల్లో పరిస్థితి చక్కదిద్దుతామని కలెక్టర్ వారికి హామీ ఇచ్చారు.

### ప్రకాశం బ్యారేజీ సందర్శన

నగరంలోని ప్రకాశం బ్యారేజీని కేంద్ర బృందం సందర్శించింది. బ్యారేజీ నీటి ప్రవాహం తదితర విషయాలను జలవనరుల శాఖ అధికారులు వారికి తెలిపారు. దీనికి సంబంధించిన వివరాలను ఈఎన్సీ వెంకటేశ్వర్లు కేంద్రబృందానికి అందజేశారు. ఈ నెల1న రికార్డు స్థాయిలో 11.43 లక్షల క్యూసెక్కుల వరద వచ్చిందని తెలిపారు. కృష్ణా నదీ పరివాహక ప్రాంతంలో పరిస్థితి, ముంపునకు సంబంధించిన వివరాలను కేంద్ర బృందం దృష్టికి ఆయన తీసుకెళ్లారు.

## జగన్ అనాలోచిత నిర్ణయాలు

# లోకేష్ దిద్దుబాటు చర్యలు

అమరావతి(చైతన్యరథం): గత వైసీపీ ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలు, పబ్లిసిటీ పిచ్చి విద్యార్థుల పాలిట శాపంగా మారింది. సరైన కసరత్తు లేకుండా జగన్ ప్రభుత్వం ఒక్కసారిగా వెయ్యి స్కూళ్లను సిబిఎస్ఈ పరీక్షా విధానానికి మార్చింది. రాష్ట్ర పరీక్షలకి, సిబిఎస్ఈ పరీక్షా విధానానికి వ్యత్యాసం ఉంటుంది. సిబిఎస్ఈ పరీక్షా విధానంలో బోధించేందుకు ఉపాధ్యాయులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వాల్సి ఉంటుంది. అలాగే విద్యార్థులను కూడా ఫౌండేషన్ స్థాయి నుండే సిబిఎస్ఈ పరీక్షా విధానానికి సన్నద్ధం చెయ్యాల్సి ఉంటుంది. కానీ అటువంటి చర్యలు ఏమీ చేపట్టకుండానే నాటి సీఎం జగన్ మోహన్ రెడ్డి వెయ్యి స్కూళ్లను సిబిఎస్ఈ పరీక్షా విధానంలోకి మార్చాలని నిర్ణయం తీసుకొని హడావిడిగా అమలు చేశారు. ఈ వెయ్యి స్కూల్స్ లో చదువుతున్న 10వ తరగతి విద్యార్థులు ఈ ఏడాది సిబిఎస్ఈ విధానంలో పరీక్షలు రాయాల్సి ఉంది. కూటమి ప్రభుత్వం ఏర్పడటం, విద్యా శాఖ మంత్రిగా నారా లోకేష్ బాధ్యతలు తీసుకున్న తరువాత సిబిఎస్ఈ సమస్యను అధికారులు ఆయన దృష్టికి తీసుకొచ్చారు. సిబిఎస్ఈ పరీక్షా విధానం అమలుపై ఉన్నత అధికారులతో అనేక సమీక్షలు నిర్వహించిన తరువాత మంత్రి ఈ ఏడాది పదో తరగతి పరీక్షలు రాయబోయే విద్యార్థులకు ఇంటర్నల్ అసెస్మెంట్ చెయ్యాలని అధికారులను ఆదేశించారు. విద్యాశాఖ దేశంలో మొదటిసారి సుమారుగా 80 వేల ట్యాబ్‌లతో ఇంటర్నల్ అసెస్మెంట్ నిర్వహించింది. అయితే ఈ పరీక్షల ఫలితాలతో విస్తుగొలిపే నిజాలు బయటపడ్డాయి. 90 శాతం విద్యార్థులు ఇంటర్నల్ అసెస్మెంట్ లో ఫెయిల్ అయ్యారు. 326 స్కూళ్లలో

- కనీస అవగాహన లేకుండా ఒకేసారి వెయ్యి స్కూళ్లలో సీబీఎస్ఈ విధానం
- బోధనకు టీచర్లు లేకుండానే ప్రచారం కోసం నాడు వైసీపీ ప్రభుత్వ హడావిడి నిర్ణయం
- ఇంటర్నల్ అసెస్మెంట్‌లో విస్తుపోయే నిజాలు
- 90 శాతం విద్యార్థులు ఫెయిల్
- విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా మంత్రి లోకేష్ కీలక నిర్ణయం
- ఆ 1000 స్కూళ్లలో టెన్త్ విద్యార్థులు స్టేట్‌బోర్డు విధానంలో పరీక్షలు రాసే వెసులుబాటు
- 2025-26 విద్యాసంవత్సరంలో సిక్స్ నుండే పరీక్షా విధానంలో మార్పులు తీసుకొచ్చి విద్యార్థుల సామర్థ్యం పెంచే విధంగా చర్యలు



ఒక్క విద్యార్థి కూడా పాస్ కాలేదు. 1- 25 శాతం పాస్ పర్సంటేజ్ ఉన్న స్కూల్స్ 556, 26- 50 శాతం పాస్ పర్సంటేజ్ ఉన్న స్కూల్స్ 66, 51-75 శాతం పాస్ పర్సంటేజ్ ఉన్న స్కూల్స్ 37, 76-99 శాతం పాస్ పర్సంటేజ్ ఉన్న స్కూల్స్ 14, 100 శాతం పాస్ పర్సంటేజ్ ఉన్న స్కూల్స్ ఒక్కటి మాత్రమే.

77,478 మంది విద్యార్థులు ఇంగ్లీష్ పరీక్ష రాయగా 59,518 మంది టెస్ట్‌లో ఫెయిల్ అయ్యారు. మ్యాథ్స్ పరీక్ష 77,478 మంది రాయగా 56,213 మంది టెస్ట్ లో ఫెయిల్ అయ్యారు. సైన్స్ 77,478 రాయగా 49,410 మంది పరీక్షలో ఫెయిల్ అయ్యారు. సోషల్ స్టడీస్‌లో 77,478 మంది పరీక్ష రాయగా 48,766 మంది ఫెయిల్ అయ్యారు. సిబిఎస్ఈ విధానంలో బోధించే శిక్షణ ఉపాధ్యాయులకు ఇవ్వలేదు, విద్యార్థులు సిబిఎస్ఈ విధానంలో పరీక్షలు రాసి పాస్ అయ్యే పరిస్థితి లేదు. ఇంటర్నల్ అసెస్మెంట్‌లో వచ్చిన ఫలితాలను విద్యశాఖ ఉన్నతాధికారులు.. మంత్రి లోకేష్ దృష్టికి తీసుకెళ్లారు. అధికారులతో చర్చించిన తరువాత విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఆ 1000 స్కూళ్లలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులు స్టేట్ బోర్డు విధానంలో పరీక్షలు రాసేందుకు వెసులుబాటు కల్పించాలని మంత్రి లోకేష్ నిర్ణయం తీసుకున్నారు.

2025-26 విద్యాసంవత్సరం నుండి 6వ తరగతి లోనే పరీక్షా విధానంలో మార్పులు తీసుకొచ్చి విద్యార్థుల సామర్థ్యం పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి లోకేష్ ఆదేశాలు జారీ చేశారు. సిబిఎస్ఈ పరీక్షా విధానంలో ఫెయిల్ అయితే విద్యార్థులపై ఆ ప్రభావం ఎక్కువ ఉంటుంది, మానసికంగా ఎన్నో సమస్యలు ఎదుర్కొంటారు. సమాజం వారిని ఫెయిల్యూర్స్‌గా చూస్తుంది. అందుకే విద్యా శాఖలో తీసుకునే ప్రతి నిర్ణయం ఆలోచించి తీసుకోవాలని అధికారులతో లోకేష్ అన్నారు. 2025-26 విద్యాసంవత్సరం 6వ తరగతి నుండి పరీక్షా విధానంలో తీసుకొచ్చే మార్పులకు అనుగుణంగా ఉపాధ్యాయులకు, విద్యార్థులకు సామర్థ్య పెంపునకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి లోకేష్ ఆదేశించారు. టోఫెల్ బోధించే టీచర్లు లేకపోయినా టోఫెల్ తీసుకొచ్చాం అని చెప్పుకోవడం, ఉపాధ్యాయులకు ఎటువంటి శిక్షణ ఇవ్వకుండానే ఐబి సిలబస్ తీసుకొచ్చేస్తున్నాం అంటూ ప్రచారం చేసుకోవటం, ఇలా ఒక్కటేంటి విద్యా వ్యవస్థను అస్తవ్యస్తం చేస్తూ గత వైసీపీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల కారణంగా 5 ఏళ్ల పాలనలో ప్రభుత్వ పాఠశాలల్లో లక్షల సంఖ్యలో విద్యార్థులు తగ్గిపోయారు. విద్యా వ్యవస్థలో హడావిడి నిర్ణయాల వలన విద్యార్థుల భవిష్యత్తుపై ప్రభావం పడుతుంది. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని అవసరమైన సమూల మార్పులు విద్యాశాఖలో తీసుకొచ్చేందుకు కార్యాచరణ సిద్ధం చెయ్యాలని అధికారులను మంత్రి లోకేష్ ఆదేశించారు.



మంత్రి నారా లోకేష్‌ను గురువారం మర్యాదపూర్వకంగా కలిసిన తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దంపతులు

## స్పీకర్‌కు కాంట్రాక్టు స్టాఫ్ నర్సుల వినతిపత్రం

నర్సీపట్నం(చైతన్యరథం): ఏరియా ఆసుపత్రి కాంట్రాక్టు స్టాఫ్ నర్సులు గురువారం అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడుకు వినతిపత్రం అందజేశారు. గత 15 సంవత్సరాలుగా పనిచేస్తున్న తమను రెగ్యులర్ చేయాలని, జీవో నెంబర్ 115ను రద్దు చేయాలని విజ్ఞప్తి చేశారు. స్పందించిన ఆయన వైద్య ఆరోగ్య శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కృష్ణబాబుతో ఫోన్‌లో మాట్లాడారు. అనంతరం స్టాఫ్ నర్సులతో యూనియన్ ప్రెసిడెంట్‌ను సమస్యలపై చర్చించేందుకు కృష్ణబాబును కలవాలని సూచించారు. ఈ పరిణామంపై కాం ట్రాక్టు స్టాఫ్ నర్సులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో



నర్సీపట్నం, కోటవురట్ల, రోలుగుంట, మాకవరపాలెం, నాతవరం సీహెచ్‌సీ, పీహెచ్‌సీ కాంట్రాక్టు స్టాఫ్‌నర్సులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు అండగా ప్రభుత్వం

- సాధారణ స్థితికి జన జీవనం
- మరో రెండ్రోజులు సహాయక చర్యలు
- కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్
- భవానీపురం 43వ డివిజన్‌లో పర్యటన

విజయవాడ(చైతన్యరథం): వరద బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. నగరంలోని భవానీపురం 43వ డివిజన్ ఊర్మిళనగర్‌లో గురువారం ఆయన పర్యటించారు. వరద ముంపు బాధితుల ఇళ్లకు వెళ్లి సమస్యలు తెలుసుకున్నారు. వారికి నిత్యావసర సరుకుల పంపిణీని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీ మొత్తం శానిటైజేషన్ చేయిస్తున్నట్టు చెప్పారు. నిలిచిపోయిన వరద నీటిని మోటార్ల ద్వారా బయటికి తోడించి ప్రతిఒక్క బాధితునికీ సాయం అందిస్తామని వివరించారు. సీఎం, మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికార యంత్రాం గం అంతా వరద బాధితులకు అండగా ఉన్నామని తెలిపారు. అర్ధరాత్రి కూడా నిద్రపో కుండా ముఖ్య మంత్రి వరదలపై సమీక్షించి వేగంగా కోలుకునేలా కృషిచేశారని ప్రశంసిం చారు. కష్టకాలంలో తమకు అండగా నిలిచిన చంద్రబాబుకు బాధితులంతా కృతజ్ఞతలు చెబుతున్నారని పేర్కొన్నారు. మరో రెండు, మూడురోజులు సహాయక చర్యలు కొనసాగు తాయని వివరించారు. పేను కొరుకుడు లాగా రాష్ట్రాన్ని బోడి గుండు చేసిన జగన్మోహన్‌రెడ్డి మా పరిపాలన గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉందని ధ్వజమెత్తారు. చంద్రబాబు గురించి మాట్లాడే అర్హత జగన్‌రెడ్డికి లేదని హితవుపలికారు.





# వామపక్ష యోధుడు సీతారాం ఏచూరి కన్నుమూత

- ఊపిరితిత్తుల వ్యాధితో చికిత్స పొందుతూ ఢిల్లీ ఎయిమ్స్‌లో తుదిశ్వాస
- తెలుగు కుటుంబంలో పుట్టి అంచెలంచెలుగా సీపీఎంలో అగ్రస్థానానికి
- జీవితం మొత్తం ప్రజాపోరాటాలకే అంకితం
- వామపక్ష మేధావిగా జాతీయస్థాయిలో గౌరవం



ఢిల్లీ: వామపక్ష యోధుడు, సీపీఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి (72) కన్నుమూశారు. ఊపిరితిత్తుల్లో ఇన్ఫెక్షన్‌తో ఢిల్లీ ఎయిమ్స్‌లో కొద్ది వారాలుగా చికిత్స పొందుతున్న ఆయన ఆరోగ్యం విషమించడంతో గురువారం తుదిశ్వాస విడిచారు. ఆర్థికవేత్త, సామాజిక కార్యకర్త, కాలమిస్ట్‌గా గుర్తింపు పొందిన ఏచూరి.. 1992 నుంచి సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యుడిగా ఉన్నారు. 2005 నుంచి 2017 వరకు రాజ్యసభ సభ్యుడిగా కొనసాగారు. మాజీ ప్రధాని ఇందిరా గాంధీ విధించిన ఎమర్జెన్సీ బాధితుల్లో ఏచూరి కూడా ఒకరు. ఎమర్జెన్సీ సమయంలో ఆయన్ని పోలీసులు అరెస్ట్ చేశారు.

## బాల్యం హైదరాబాద్లోనే..

ఆయన పూర్తి పేరు ఏచూరి సీతారామారావు. మద్రాస్ (ప్రస్తుతం చెన్నై)లో తెలుగు కుటుంబంలో 1952, 12 ఆగస్టు న జన్మించారు. ఆయన తండ్రి ఏచూరి సర్వేశ్వర సోమయాజులు ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ కార్పొరేషన్లో ఇంజినీర్. తల్లి కల్పకం ప్రభుత్వ అధికారి. ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎస్ మోహన్ కందాకు ఏచూరి మేనల్లుడు. ఏచూరి బాల్యం హైదరాబాద్‌లోనే గడిచింది. అక్కడి ఆల్ సెయింట్స్ హైస్కూల్లో మెట్రిక్యులేషన్ పూర్తి చేశారు. అనంతరం ఢిల్లీకి వెళ్లి ప్రెసిడెంట్స్ ఎస్టేట్ స్కూల్లో చేరారు. 1970లో సీబీఎస్సీ హయ్యర్ సెకండరీ పరీక్షలో ఆల్ ఇండియా ర్యాంకర్‌గా నిలిచారు. ప్రఖ్యాత సెయింట్ స్టీఫెన్స్ కాలేజీలో ఆర్థికశాస్త్రంలో బీఏ పూర్తి చేశారు. జేఎన్‌యూ నుంచి ఎంఏ పట్టా పొందారు. అక్కడే పీహెచ్‌డీలో చేరినా.. ఎమర్జెన్సీ సమయంలో అరెస్టు కావడంతో దాన్ని కొనసాగించలేకపోయారు. సీతారాం మొదటి భార్య ఇంద్రాణి మజుందార్. జర్నలిస్టు సీమా చిశ్తిని రెండో వివాహం చేసుకున్నారు. ఆయనకు ముగ్గురు సంతానం.

## విద్యార్థి నేతగా రాజకీయాల్లోకి..


తప్పు జరిగితే సహించలేని మనస్తత్వం ఏచూరిది. అందుకే చిన్నప్పటి నుంచే రాజకీయాల్లోకి రావాలనే కుతూహలం ఉండేది. ఎస్ఎఫ్ఐ విద్యార్థి నేతగా 1974లో సీతారాం ఏచూరి రాజకీయ ప్రస్థానం మొదలైంది. 1975లో జేఎన్‌యూ విద్యార్థిగా ఉన్నప్పుడు సీపీఎంలో చేరారు. ఎమర్జెన్సీ సమయంలో అరెస్టయిన వారిలో ఆయన కూడా ఒకరు. జేఎన్‌యూ స్టూడెంట్స్ యూనియన్‌కు మూడుసార్లు అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. సీపీఎం మాజీ ప్రధాన కార్యదర్శి ప్రకాష్ కారత్‌తో కలిసి జేఎన్‌యూను వామపక్ష కోటగా మార్చారు. ఎస్ఎఫ్ఐ ప్రధాన కార్యదర్శిగా, అధ్యక్షుడిగా పని చేశారు. 1984లో సీపీఎం కేంద్ర కమిటీలో చేరారు. 1992లో పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడిగా ఎన్నికయ్యారు. 2005లో పశ్చిమ బెంగాల్ నుంచి తొలిసారి రాజ్యసభకు ఎన్నికయ్యారు. 2015లో విశాఖపట్నంలో జరిగిన 21వ సీపీఎం మహాసభల్లో పార్టీ ఐదో ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అప్పటినుంచి ఆ పదవిలో కొనసాగుతున్నారు.

## ప్రజాసమస్యలపై గళం విప్పుతూ..

రాజ్యసభలో ప్రజాసమస్యలు, ఇతర అంశాలపై గళం విప్పుతూ సీతారాం ఏచూరి గుర్తింపు పొందారు. 1996లో యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వం కోసం 'కామన్ మినిమమ్ ప్రోగ్రామ్ ముసాయిదాను రూపొందించడంలో మాజీ కేంద్ర మంత్రి పి.చిదంబరంతోపాటు ఏచూరి కీలకంగా వ్యవహరించారు. 2004లో యూపీఏ సంకీర్ణ ప్రభుత్వ నిర్మాణంలోనూ ముఖ్య భూమిక పోషించారు. రచయితగానూ మంచి గుర్తింపు ఉంది. 'లెఫ్ట్ హ్యాండ్ డ్రైవ్' పేరిట ఓ ఆంగ్లపత్రికకు కాలమ్స్ రాశారు. 'క్యాస్ట్ అండ్ క్లాస్ ఇన్ ఇండియన్ పాలిటిక్స్ టుడే', 'సోషలిజం ఇన్ ఛేంజింగ్ వరల్డ్', 'మోదీ గవర్నమెంట్: న్యూ సర్జ్ ఆఫ్ కమ్యూనలిజం', 'కమ్యూనలిజం వర్సెస్ సెక్యులరిజం' వంటి పుస్తకాలు రాశారు.

# రాజీలేని పోరాట యోధుడు

- ఏచూరి మృతికి సీఎం చంద్రబాబు సంతాపం





అమరావతి(చైతన్యరథం): సీతారాం ఏచూరి మృతిపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఏచూరి భారత దేశ రాజకీయాల్లో అత్యంత గౌరవనీయమైన వ్యక్తులల్లో ఒకరని తెలిపారు. కింది స్థాయి నుంచి ఎదిగారని సీఎం చంద్రబాబు గుర్తుచేసుకున్నారు. అట్టడుగు వర్గాల ప్రజలతో సీతారాం ఏచూరికి మంచి అనుబంధం ఉందని తెలిపారు. పేదల సమస్యలపై రాజీలేని పోరాటం చేసిన యోధుడు అన్నారు. అనేక అంశాలపై సునిసిత దృష్టితో, లోతైన అవగాహనతో కూడిన ఆయన ఆలోచనలు పార్టీకతీతంగా మన్ననలు పొందాయన్నారు. ఏచూరి కుటుంబ సభ్యులు, సహచరులు, అనుచరులకు సీఎం చంద్రబాబు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటున్నానని సీఎం చంద్రబాబు తెలిపారు.

## ప్రతి అడుగు పేదల కోసమే: డిప్యూటీ సీఎం పవన్

సీతారాం ఏచూరి మరణం బాధాకరమని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. వామపక్ష యోధుడు సీతారాం ఏచూరి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నానన్నారు. ఆయన ప్రతి అడుగు పేదలు, పీడితులు, కార్మికుల పక్షానే వేశారని కొనియాడారు. ఎమర్జెన్సీ సమయంలో ప్రజల హక్కుల కోసం బలంగా పోరాడారు. రాజ్యసభ సభ్యుడిగా ఎన్నో ప్రజా సమస్యలను సభ ముందుకు తీసుకువచ్చారు. సీతారాం ఏచూరి మృతి పేద, కార్మిక వర్గాలకు తీరని లోటు. సీతారాం ఏచూరి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానన్నారు.

## ప్రజల గొంతుక మూగవోయింది: పల్లా

సీపీఎం ప్రధానకార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి(72) మృతి కమ్యూనిస్టు ఉద్యమాలకు తీరని లోటని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు సంతాపం వ్యక్తం చేశారు. బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం పలు ఉద్యమాల్లో సీతారాం ఏచూరి కీలకపాత్ర పోషించారన్నారు. తుదిశ్వాస వరకు తన జీవితాన్ని ప్రజా ఉద్యమాలకే అంకితం చేశారన్నారు. గొప్ప కమ్యూనిస్టు పోరాట యోధుడు సీతారాం ఏచూరి అస్తమయంతో తెలుగు ప్రాంతం నుంచి ఎదిగిన ప్రశ్నించే ఒక మంచి గొంతుక మూగబోయిందన్నారు. గొప్ప పార్లమెంటేరియన్‌ను దేశం కోల్పోయిందన్నారు. ప్రజల సమస్యలపై ప్రభుత్వాలను నిలదీసి పార్లమెంట్లోనూ బయట కూడా ప్రజావాణి వినిపించారన్నారు. ఆయన మృతి తెలుగు ప్రజలకే కాకుండా యావత్ దేశానికి ఒక తీరని లోటన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నట్లు పల్లా శ్రీనివాసరావు పేర్కొన్నారు.





## ఏచూరి జీవితం ప్రజాఉద్యమాలకు అంకితం

- మంత్రి లోకేష్

సీపీఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మృతికి రాష్ట్ర విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ సంతాపం వ్యక్తం చేశారు. ఆయన మృతి వార్త తనలో తీవ్ర విషాదం నింపిందన్నారు. గొప్ప ప్రజాపోరాట యోధుడిని కోల్పోయాం. ప్రజా ఉద్యమాలకే జీవితం అంకితం చేసిన ఏచూరికి కన్నీటి నివాళులు అర్పిస్తున్నాన్నారు. అమర్ రహే కామ్రేడ్ సీతారాం ఏచూరి అని మంత్రి లోకేష్ నివాళులర్పించారు.

## నీతి,నిజాయితీలకు నిలువుటద్దం: బాలకృష్ణ



మార్క్సిస్టు దిగ్గజ నేత, తెలుగువారైన సీతారం ఏచూరి మరణం తనను దిగ్భ్రాంతికి గురిచేసిందని హిందూపూర్ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ అన్నారు. భారతదేశంలో మార్క్సిస్టు భావజాల వ్యాప్తికి సీతారాం ఎంతో కృషి చేశారన్నారు. నీతి, నిజాయితీలకు నిలువుటద్దంగా నిలిచిన సీతారాం ఏచూరి మా తండ్రి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావుతో కలిసి పనిచేశారు. నిరుడు జరిగిన ఎన్టీఆర్ శతజయంతి వేడుకలలో సీతారాం ఏచూరి పాల్గొన్నారు. గొప్ప మేధావి, వక్త అయిన సీతారాం ఏచూరి రాజ్యసభలో చేసిన పలు ప్రసంగాలు దేశ ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేసేవిగా ఉంటాయి. సీతారాం ఏచూరి కుటుంబ సభ్యులకు బాలకృష్ణ తన ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని తెలియజేశారు.

## సీఎం చంద్రబాబుతో తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి భేటీ



తెలంగాణ రాష్ట్ర మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్‌రెడ్డి, ఆయన సతీమణి, ఎమ్మెల్యే పద్మావతీరెడ్డి గురువారం మధ్యాహ్నం ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడిని సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.




# వెల్లువెత్తిన దాతృత్వం!

## సీఎం సహాయ నిధికి భారీగా విరాళాలు

## చంద్రబాబును చెక్కులందించిన దాతలు

అమరావతి (చైతన్య రథం): అనూహ్య వరదలతో నిర్వాసితులైన బాధితులకు ఆపన్న హస్తం అందించేందుకు పలువురు దాతలు స్వచ్ఛందంగా ముందుకొస్తున్నారు. సచివాలయంలో గురువారం పలువురు దాతలు సీఎం చంద్రబాబును కలిసి వ్యక్తిగతంగా, సంస్థలద్వారా తమ విరాళాలు అందించారు. దాతలను సీఎం చంద్రబాబు అభినందించారు.


రెడ్డి ల్యాబ్స్ ప్రతినిధి నారాయణరెడ్డి రూ.5 కోట్లు, కెఈ శ్యామ్‌కుమార్ రూ.2 కోట్ల 30 లక్షలు (నియోజకవర్గ నేతలు, కార్యకర్తల భాగస్వామ్యం), పెండ్యాల అచ్యుత రామయ్య (ఆంధ్రా సుగర్స్ లిమిటెడ్) రూ.2 కోట్లు, విక్రం నారాయణరావు కుటుంబ సభ్యులు రూ.1 కోటి 55 లక్షలు, ఎం వెంకటరామరాజు, వసుధా ఫార్మా రూ. కోటి, మహేశ్వరరెడ్డి (ఏఎమ్ఆర్ గ్రూప్) రూ.కోటి, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ రూ.50 లక్షలు, వై.వి.రామారావు (క్రెడాయ్ ఏపీ) రూ.50 లక్షలు, వెంకట్ అక్కినేని రూ.50 లక్షలు, శివశక్తి ఆగ్రోటెక్ ఛైర్మన్ నందిగామ శ్రీనివాసరావు, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు రూ.50 లక్షలు, గణపతి సచ్చిదానంద ఆశ్రమం (మైసూరు) రూ.25 లక్షలు, కోనేరు విమలాదేవి రూ.25 లక్షలు, కోనేరు ప్రదీప్ రూ.25 లక్షలు, రెడ్డప్పగారి శ్రీనివాసరెడ్డి రూ.20 లక్షలు (ఆర్కే ఇన్ ఫ్రా కార్పొరేషన్), సినీ హీరో జొన్నలగడ్డ సిద్ధార్థ రూ.15 లక్షలు, కృష్ణంరాజు సాగి, ఫ్రాంక్విన్ ఫార్ములేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ రూ.15 లక్షలు, ది కాంట్రాక్ట్ క్యారేజీ బస్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రూ.15 లక్షలు (మంత్రి మండిపల్లి రామ్‌ప్రసాద్ రెడ్డి ద్వారా సీఎంకు అందజేత), తంబళ్లపల్లి పార్టీ ఇన్‌చార్జి జయచంద్రారెడ్డి రూ.15 లక్షలు (అన్నమయ్య జిల్లా పార్టీనేతలు, కార్యకర్తల నుండి సేకరణ), రావెళ్ల సతీష్ (సింహా మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్) రూ.10 లక్షల నూట పదహార్లు సీఎం సహాయ నిధికి అందించారు. సినీ హీరో విశ్వక్ సేన్ రూ.10 లక్షలు, బొబ్బా గోపాలకృష్ణ, పువ్వాడ సుధాకర్ రావు, వాస్తవ్య ప్రమోటర్స్ అండ్ డెవలపర్స్ రూ.10 లక్షలు, వికాస్ పబ్లిక్ స్కూల్ రూ.5 లక్షలు, విశ్వం ప్రభాకర్ రెడ్డి రూ.5 లక్షలు, లక్ష్మీ రష్ హెల్త్ కేర్ ప్రైవేట్ లిమిటెడ్ రూ.5 లక్షలు, కోగంటి వెంకటరామయ్య రూ.5 లక్షలు, డాక్టర్ ఇండ్ల రామసుబ్బారెడ్డి రూ.5 లక్షలు, వాసిరెడ్డి సుగుణకుమారి రూ.3 లక్షలు, దళవాయి వడ్డె సిమెంట్ పులన్న రూ.2 లక్షలు, ఎస్టీఆర్ కుటీరం ఆర్ శివాజీ రూ. లక్ష, కొండా భాస్కర్ రావు రూ.10 వేలు, కె.నిర్మల రూ.10 వేలు వరద సహాయానికి విరాళంలో సీఎం చంద్రబాబుకు అందచేశారు.



రెడ్డి ల్యాబ్స్ నారాయణ రెడ్డి రూ.5 కోట్లు



కె.ఈ.శ్యామ్ కుమార్ రూ.2 కోట్ల 30 లక్షలు(నియోజకవర్గ నేతలు, కార్యకర్తల భాగస్వామ్యం)




పెండ్యాల అచ్యుత రామయ్య రూ.2 కోట్లు(ఆంధ్రా షుగర్స్ లిమిటెడ్)



విక్రమ్ నారాయణ రావు కుటుంబ సభ్యులు రూ.1 కోటి 55 లక్షలు



ఎం. వెంకటరామరాజు, వసుధా ఫార్మా రూ.1 కోటి




మహేశ్వరరెడ్డి (ఏఎమ్మార్ గ్రూప్) రూ.1 కోటి




హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ రూ.50 లక్షలు



వై.వి.రామారావు(క్రెడాయ్ ఏపీ) రూ.50 లక్షలు



వెంకట్ అక్కినేని రూ.50 లక్షలు




శివశక్తి ఆగ్రోటెక్ ఛైర్మన్ నందిగామ శ్రీనివాసరావు, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు రూ.50 లక్షలు




గణపతి సచ్చిదానంద ఆశ్రమం (మైసూరు) రూ.25 లక్షలు




కోనేరు ప్రదీప్ రూ.25 లక్షలు



సినీ హీరో జొన్నలగడ్డ సిద్ధార్థ రూ.15 లక్షలు



సినీ హీరో విశ్వక్ సేన్ రూ.10 లక్షలు











# సీఎం సహాయ నిధికి భారీగా విరాళాలు


## చంద్రబాబును చెక్కులందించిన దాతలు







వరద బాధితుల కోసం సీఎం చంద్రబాబునాయుడును కలిసి విరాళం అందించిన అనంతరం మంత్రి నారా లోకేష్‌ను గురువారం మర్యాదపూర్వకంగా కలిసిన అగ్ర కథానాయకుడు, హిందూపూర్ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ, సినీ హీరోలు విశ్వక్ సేన్, సిద్ధు జొన్నలగడ్డ.

చైతన్యరథం

# వరద బాధితులకు అండగా.. కదలివచ్చిన దాతలు

## - మంత్రి లోకేష్‌కు విరాళాలు అందజేత

అమరావతి(చైతన్యరథం): వరద బాధితులను ఆదుకునేందుకు పలువురు దాతలు ముందుకొచ్చారు. సచివాలయంలోని 4వ బ్లాక్‌లో రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్‌ను గురువారం పలువురు ప్రముఖులు, వివిధ సంస్థల నిర్వాహకులు కలిసి విరాళాలు అందజేశారు.

విరాళాల వివరాలు...

విజయవాడకు చెందిన ప్రియ ఇంజనీరింగ్ ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ అధినేత పి.శివకుమార్ రూ.10 లక్షలు.

పలమనేరుకు చెందిన బి.సునీల్ రూ.10 లక్షలు.

కాకినాడకు చెందిన సత్య స్కాన్స్ అండ్ డయాగ్నస్టిక్స్ అధినేత డాక్టర్ కాద వెంకటరమణ రూ.5 లక్షలు.

మంగళగిరికి చెందిన వైసీపీ నేత, ఆప్కో మాజీ ఛైర్మన్ చిల్లపల్లి మోహన్ రావు రూ.5 లక్షలు.

బద్వేలుకు చెందిన చెరుకూరి రవి కుమార్ రూ.5 లక్షలు.

కడపకు చెందిన తేరకంఢ్ల కృష్ణారెడ్డి రూ.5 లక్షలు.

కురుపాంకు చెందిన వైరిచర్ల వీరేష్ చంద్రదేవ్ రూ.5 లక్షలు.

విశాఖకు చెందిన ఐవీవై ఓవర్ సీస్ కన్సల్టెన్సీ అధినేత బి.రామ్ కుమార్ రూ.5 లక్షలు.

కందుకూరుకు చెందిన శ్రీలక్ష్మీ వెంకటేశ్వర ఫెర్టిలైజర్స్ అధినేత కొల్లూరి కొండయ్య రూ.50 వేలు.

కందుకూరు ఫెర్టిలైజర్స్ అసోసియేషన్ ప్రతినిధులు రూ.1.50 లక్షలు.

తిరుపతికి చెందిన శ్రీ గీతాంజలి ఇంగ్లీష్ మీడియం స్కూల్ యజమాని ఎస్.మాధవి రూ.2 లక్షలు.

చింతలపూడికి చెందిన మద్దిపూడి శ్రీనివాసరావు చౌదరి రూ.1,35,136.

విజయవాడకు చెందిన బొర్రా రాధాకృష్ణ రూ.లక్ష.

అమలాపురానికి చెందిన మెట్ల రమణబాబు రూ.లక్ష.

తిరుపతికి చెందిన సప్తగిరి గ్రామీణ బ్యాంక్ రిటైర్డ్ స్టాఫ్ వెల్ఫేర్ సొసైటీ ప్రతినిధులు రూ.1,16,700.

గురజాల నియోజకవర్గం జానపాడుకు చెందిన పున్నం విజయ్ ఆధ్వర్యంలో డీడీసీ యూత్ వినాయకుడి లడ్డూవేలం పాట నగదు రూ.55 వేలు.

కాగా వరద బాధితులను ఆదుకునేందుకు విరాళాలు అందజేసిన దాతలకు మంత్రి నారా లోకేష్ కృతజ్ఞతలు తెలియజేశారు.


















# ప్రభుత్వ ప్రతిష్ట పెంచేలా సమాచార శాఖ

- మరింత సమర్థవంతంగా వెబ్‌సైట్ నిర్వహించాలి
- అవసరమైతే సిబ్బందికి వృత్తి నైపుణ్య శిక్షణ ఇప్పించాలి
- అభివృద్ధి, సంక్షేమ పథకాలపై విస్తృత ప్రచారం చేయాలి
- ప్రభుత్వంపై వచ్చే నెగెటివ్ వార్తలపై వివరణ ఇప్పించాలి
- డేటా బ్యాంకు ఏర్పాటుకు అధికారిని నియమించుకోవాలి
- ఖాళీలు, వాహనాల అవసరంపై నివేదిక సమర్పించాలి
- సమాచార, గృహ నిర్మాణ మంత్రి కొలుసు పార్థసారథి



అమరావతి(చైతన్యరథం): ఆధునిక సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారులు, ఉద్యోగులు మరింత వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించు కోవాల్సిన అవసరం ఉందని సమాచార పౌరసంబంధాలు, గృహ నిర్మాణ మంత్రి కొలుసు పార్థసారథి సూచించారు. గురువారం సచివాలయంలో సమాచారశాఖ క్షేత్రాధికారుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సమాచార శాఖ అంటే ప్రభుత్వానికి కళ్లు,చెవులు వంటిదని, ప్రభుత్వం అమలు చేసే అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కలిగించడంలో ఆ శాఖ ఎంతో కీలకమైనదని పేర్కొన్నారు. అవసరమైతే ఆయా రంగాలకు చెందిన నిపుణులతో ఉద్యోగులకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయాలని సమాచారశాఖ డైరెక్టర్ హిమాన్షు శుక్లాకు సూచించారు.

### డేటా బ్యాంకుకు ప్రత్యేక అధికారిని ఏర్పాటు చేసుకోవాలి

సమాచారశాఖ ప్రత్యేక వెబ్‌సైట్‌ను మరింత సమర్థ వంతంగా నిర్వహించి అభివృద్ధి, సంక్షేమ పథకాల సమాచారాన్ని సకాలంలో ప్రజలకు చేరవేసేందుకు కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వ ప్రతిష్ట పెంచేలా సమాచార శాఖ అధికారులు, సిబ్బంది పనిచేయాలని కోరారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలోకి తీసుకువెళ్లి ప్రజల్లో అవగాహన కల్పించేందుకు వివిధ ప్రసార మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం చేయాలన్నారు. ప్రభుత్వంపై ఎక్కడైనా మీడియాలో లేదా సోషల్‌మీడియాలో వ్యతిరేక వార్తలు వస్తే వెంటనే సంబంధిత జిల్లా లేదా రాష్ట్రస్థాయి అధికారులను సంప్రదించి రిజాయిండర్ లేదా వివరణ ఇవ్వడం ద్వారా వాస్తవాలను తెలియజెప్పాలని అధికారులకు స్పష్టం చేశారు. ప్రభుత్వం అమలుచేసే అభివృద్ధి సంక్షేమ పథకాలకు సంబంధించినశాఖల వారీగా పూర్తి సమాచారాన్ని సేకరించి ప్రత్యేక డేటా బ్యాంకును ఏర్పాటు చేసుకునేందుకు తగిన మెకానిజాన్ని ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరం ఉందని, ఇందుకోసం ఒక ప్రత్యేక అధికారిని ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అదే విధంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలకు సంబంధించిన విజయగాథలను మీడియాలో ప్రచురితమయ్యేలా చూడాలని అన్నారు.

### జర్నలిస్టుల అక్రిడిటేషన్లు, ఆరోగ్య పథకంపై చర్చ

అనంతరం జర్నలిస్టుల ఆరోగ్య పథకం, అక్రిడిటేషన్ ఇతర అజెండా అంశాలపై చర్చించారు.జిల్లాల వారీగా ఖాళీల భర్తీ,సమకూర్చాల్సిన వాహనాలు వంటి ఇతర వ్యవస్థాపరమైన అంశాలపై సమగ్ర నివేదికను సమర్పించాలని ఆదేశించారు. దానిపై ముఖ్యమంత్రితో మాట్లాడి అవసరమైన చర్యలుతీసుకుంటామని చెప్పారు. సమాచార పౌరసంబంధాలశాఖ సంచాలకులు హిమాన్షు శుక్లా మాట్లాడుతూ అక్టోబరు 31లోగా నూతన అక్రిడిటేషన్‌విధానాన్ని రూపొందిస్తామని చెప్పారు. అదే విధంగా జర్నలిస్టుల ఆరోగ్య పథకంలో కూడా కొన్ని మార్పులు తీసుకురానున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో సమాచార సంయుక్తసంచాలకులు, ముఖ్యసమాచార ఇంజనీర్లు, డిప్యూటీ డైరెక్టర్లు,రీజనల్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్లు, ఏడీలు, డీఐ, పీఆర్వోలు పాల్గొన్నారు.

## క్యాంపు కార్యాలయంగా మంగళగిరి నివాసం

### సీఎం చంద్రబాబుకు పవన్‌కళ్యాణ్ లేఖ

మంగళగిరి(చైతన్యరథం): ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ మంగళగిరిలోని తన నివాసాన్ని క్యాంపు కార్యాలయంగా వినియోగించుకోవాలని నిర్ణయించుకున్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబుకు గురువారం లేఖ రాశారు. విజయవాడలో ఇప్పటివరకు విశాలమైన భవనాన్ని (ఇరిగేషన్ భవనం) తనకు క్యాంపు కార్యాలయంగా కేటాయించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. మంగళగిరిలోని నివాసాన్ని క్యాంపు కార్యాలయంగా వినియో గించుకోనున్న క్రమంలో విజయవాడలో కేటాయించిన భవనాన్ని ఫర్నిచర్‌తో సహా వెనక్కి తీసుకోవాలని ఆ లేఖలో విజ్ఞప్తి చేశారు.

## ఎంఎస్ఎంఈలపై త్వరలో కొత్త పాలసీ!

- ప్రోత్సాహకంగా క్రెడిట్ గ్యారెంటీ ఫండ్
- ట్రస్టునుంచి రూ.5 వేల కోట్లు రుణ సౌకర్యం
- ఎంఎస్ఎంఈ, సెర్ప్ మంత్రి శ్రీనివాస్ వెల్లడి




అమరావతి (చైతన్య రథం): సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలను పెద్ద ఎత్తున ప్రోత్సహించేలా త్వరలో నూతన ఎంఎస్ఎంఈ విధానాన్ని రాష్ట్రంలో అమల్లోకి తెస్తున్నట్లు రాష్ట్ర ఎంఎస్ఎంఈ, సెర్ప్, ఎన్ఆర్ఐ ఎంపవర్‌మెంట్ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. గురువారం రాష్ట్ర సచివాలయం పబ్లిసిటీ సెల్లో ఆయన మీడియాతో మాట్లాడుతూరాష్ట్రంలో సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలను మరింత బలోపేతం చేసే దిశగా పలు నిర్ణయాలు తీసుకుంటూ సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలో సచివాలయంలో సమీక్ష జరిగిందన్నారు. 2014-19 మధ్యకాలంలో ఎంఎస్ఎంఈలను ప్రోత్సహిస్తూ పలు విధానాలు అమలు చేయడంతోపాటు, 2018లోనే ఎంఎస్ఎంఈ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌ను ఏర్పాటుచేసి కేంద్ర నిధులను పెద్ద ఎత్తున వినియోగించుకోవడం జరిగిందన్నారు. అయితే గత ప్రభుత్వ హయాంలో ఆ విధానాలన్నీ పూర్తిగా నీరుగారిపోయాయని, ఎంఎస్ఎంఈలు పలు ఇబ్బందులు ఎదుర్కొన్నాయన్నారు.

దాదాపు రూ.1,500 కోట్లమేర ప్రోత్సహకాలను ఎంఎస్ఎంఈ చెల్లింపు చేయకుండా నిలుపుదల చేసిందన్నారు. అటువంటి ఇబ్బందికర పరిస్థితులన్నింటినీ అధిగమిస్తూ ఎంఎస్ఎంఈల్లో నూతనోత్సహాన్ని తీసుకువచ్చేలా తగు చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఎటువంటి కొలేటరల్ గ్యారెంటీ లేకుండా ఎంఎస్ఎంఈలకు దాదాపు రూ.5 వేల కోట్లమేర రుణ సౌకర్యం కల్పించేలా కేంద్ర ప్రభుత్వం అమలుపర్చే క్రెడిట్ గ్యారెంటీ ఫండ్ ట్రస్టుకు రూ.100 కోట్లగ్రాంట్‌ను సీఎం ప్రకటించారన్నారు.

ర్యాంప్ కార్యక్రమం క్రింద రాష్ట్రానికి రూ.100 కోట్లమేర నిధులను కేంద్రం మంజూరు చేయడం జరిగిందని, ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్రంలోని టీ, కిరణా షాపులు మొదలుకొని అన్ని ఎంఎస్ఎంఈలను రిజిష్టరుచేసి వాటి అభివృద్ధికి అవసరమైన ఆర్థిక సాయ అందించడంతో పాటు మార్కెటింగ్ సౌకర్యాన్ని పెంపొందిస్తూ, వృత్తి నైపుణ్య శిక్షణా కార్యక్రమాలు కూడా నిర్వహిస్తామని మంత్రి తెలిపారు. కామన్ ఫెసిలిటీస్ కేంద్రాలను ఏర్పాటు చేసి అన్నిరకాల ఎంఎస్ఎంఈలను పూర్తిస్థాయిలో బలోపేతం చేసేందుకు, వాటికి అవసరమైన మార్కెటింగ్ సౌకర్యాన్ని కల్పించేందుకు తగు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించినట్లు మంత్రి తెలిపారు. జిల్లాల విభజనకు ముందు 13 ఉమ్మడి జిల్లాల్లోనే జిల్లా పరిశ్రమల కేంద్రాలున్నాయని, అవి కూడా అంతంత మాత్రంగానే పనిచేస్తున్నాయన్నారు. వాటితో పాటు నూతన జిల్లాల్లో కూడా జిల్లా పరిశ్రమల కేంద్రాలను ఏర్పాటు చేసి ఆధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో ఆయా కేంద్రాలను అనుసంధానించి ఎంఎస్ఎంఈలకు అవసరమైన అత్యుత్తమైన సమాచారాన్ని అందుబాటులో ఉంచేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఏపీఐఐసీలో ఎంతో భూమి అందుబాటులో ఉందని, ప్రస్తుతం ఉన్న పార్కులకు అదనంగా మరో 50 పార్కులను, పిపిపి విధానంలో ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు చెప్పారు. ట్రేడ్ ప్రొమోషన్ కార్పొరేషన్‌ను కూడా బలోపేతం చేసేందుకు చర్యలు చేపట్టనున్నామన్నారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా యువతలో వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించేందుకు అవసరమైన శిక్షణా కార్యక్రమాలు పెద్దఎత్తున చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.

అచ్యుతాపురంపూడిలో రూ.250 కోట్లతో టెక్నాలజీ కేంద్రాన్ని ఇప్పటికే ఏర్పాటుచేసి శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అదేవిధంగా అమరావతిలోనూ మరో టెక్నాలజీ కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఈ రెండు కేంద్రాలను అనుసంధానిస్తూ.. హబ్ అండ్ స్పోక్ మోడల్‌లో మరో పది కేంద్రాలను ఏర్పాటు చేసి నిరుద్యోగ యువతలో వృత్తి నైపుణ్యాన్ని పెద్దఎత్తున పెంచేందుకు పటిష్టమైన చర్యలను చేపడుతున్నట్లు మంత్రి శ్రీనివాస్ తెలిపారు.

## "మనుషుల్లో దేవుడు చంద్రన్న" పాట ఆవిష్కరణ



అమరావతి(చైతన్యరథం): విజయవాడ నగరంలో వరద సృష్టించిన విలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అందించిన నిరుపమాన సేవలు యావత్ దేశాన్ని ఆశ్చర్యపరిచాయి.. చంద్రబాబు అవిరళ కృషి, అసమాన పట్టుదల చూసి ఒక స్ఫూర్తివంతమైన పాటను రచించానని రచయిత గుమ్మడి గోపాలకృష్ణ తెలిపాడు. "మనుషుల్లో దేవుడు చంద్రన్న" అన్న ఈ పాటను సినీ నిర్మాత కెఎస్ రామారావు ఆవిష్కరించారు. హైదరాబాద్‌లోని మాదాపూర్‌లో జరిగిన ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న టీడీపీ రాజకీయ కార్యదర్శి, ఎన్టీఆర్ సెంటినరీ కమిటీ చైర్మన్ టీడీ జనార్దన్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అవిశ్రాంత యోధుడు, ప్రజలకోసం పనిచేసే నాయకుడన్నారు. విజయవాడ ప్రజల ఇక్కట్లను, కన్నీటి గాథలను స్వయంగా చూసి, వయసును కూడా మర్చిపోయి రాత్రి, పగలు సేవలు అందించారన్నారు. ఆ సేవలకు స్పందించిన గుమ్మడి గోపాలకృష్ణ రాసి, గానం చేసి, స్వర పరచిన ఈ పాట ఎంతో స్ఫూర్తిదాయకంగా ఉందన్నారు.

నిర్మాత రామారావు మాట్లాడుతూ గుమ్మడి గోపాలకృష్ణ రూపొందించిన ఈ పాట ఎంతో అర్థవంతంగా, సహజంగా ఉందన్నారు. చంద్రబాబు నాయుడు లాంటి ముఖ్యమంత్రి మన రాష్ట్రానికి ఉండటం అదృష్టం. ఆయన సేవలతో విజయవాడ నగరం త్వరగా తేరుకుందని చెప్పారు.

గుమ్మడి గోపాలకృష్ణ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు అంటే తనకు ఎంతో అభిమానం అన్నారు. ఆయన అధికారంలోకి రావాలని ప్రజలను చైతన్యపరుస్తూ ఎన్నో పాటలను గానం చేశాను. ఇప్పుడు ముఖ్యమంత్రి అయిన తరువాత కూడా ఆయన ప్రజలకోసం నిరంతరం శ్రమిస్తూ చేస్తున్న సేవలు అందరికీ తెలియాలనే ఉద్దేశ్యంతో "మనుషుల్లో దేవుడు " పాటను రూపొందించానని చెప్పారు .

# అదీ.. చంద్రబాబంటే!!

- ప్రభుత్వ సహాయక చర్యలపై బాధితుల సంతృప్తి
- సీఎం చర్యలతో తేరుకుంటున్న వరద ప్రాంతాలు
- 1.14 కోట్ల ఆహార పొట్లాలు అందచేసిన ఘనత



విజయవాడలో గడిచిన 120 ఏళ్ల కాలంలో కనీవినీ ఎరుగని వరదలు వచ్చి నగరాన్ని ముంచెత్తాయి. గత ప్రభుత్వ వైఫల్యాల వల్లే బుడమేరు కాలువకు గండ్లు పడి విజయవాడను జలవాడ చేశాయి. ఆగస్టు 31నుండి ఎడతెరిపిలేని వర్షాల కారణంగా సంభవించిన వరద విజయవాడను అతలాకుతలం చేసింది. 'నేనున్నానంటూ' ధైర్యం చెప్పి వరద ప్రాంతాల్లో అర్ధరాత్రినుంచే పర్యటనకు దిగిన ముఖ్యమంత్రి చంద్రబాబు.. పదిరోజుల పాటు విజయవాడ కలెక్టరేట్‌నే క్యాంపు కార్యాలయం చేసుకుని 'ఆపరేషన్ ఫ్లడ్' మిషన్‌ను నడిపించారు. అనుభవజ్ఞుడైన ముఖ్యమంత్రి తీసుకున్న వరద సహాయక చర్యలతో భారీ ప్రాణనష్టం ముప్పు తప్పడమే కాదు, ప్రభావిత ప్రాంతాల ప్రజలు సులువుగానే వరద సమస్యను అధిగమించగలిగారు. 'చివరి మైలు వరకూ సాయం అందాలి' అన్న ముఖ్యమంత్రి ఆదేశాలు.. మెరుగైన ఫలితాలే ఇచ్చాయి. ఇప్పుడు.. వరద నుంచి తేరుకున్న విజయవాడను శుభ్రం చేసే పనుల్లో యంత్రాగం నిమగ్నమైంది. ముఖ్యమంత్రి చంద్రబాబు చేపట్టిన సహాయక చర్యల అధికారిక లెక్కలను పరిశీలిస్తే.. వరదల్లో చిక్కుకున్న ప్రతి ఒక్కరికి అల్పాహారం మొదలుకుని మధ్యాహ్నా, రాత్రి భోజనం సహా 1,14,48,410 ఆహార పొట్లాలు అందించారు. ముంపు ప్రాంతాల్లో 1,12,91,296 వాటర్ బాటిళ్లను సరఫరా చేశారు. అంతేకాకుండా 35,18,819 పాల ప్యాకెట్లును అందించారు. కోడిగుడ్లు 4,23,800లు, అగ్గిపెట్టెలు 2,03,710లు, కొవ్వొత్తులు 3,40,483లు బాధితులకు అందించారు. 3,385 క్వింటాళ్ల కూరగాయలను ఇప్పటి వరకు ప్రభుత్వం అందించినట్టు అధికారిక లెక్కలు వెల్లడిస్తున్నాయి.

### తాగునీటికి ఇబ్బంది లేకుండా..

విజయవాడ వరదనీటిలో చిక్కుకున్న వారికి తాగునీటి సరఫరా కోసం సీఎం చంద్రబాబు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ప్రతి రోజు 236 ట్యాంకర్లతో 541 ట్రిప్పులు వేస్తూ 32.15 లక్షల లీటర్ల తాగునీటిని అందించారు. ఇప్పటివరకు 3265 ట్రిప్పులు.. దాదాపు 201.35 లక్షల లీటర్ల తాగునీటిని సరఫరా చేశారు. అంతేకాక పారిశుద్ధ్య పనుల కోసం 25 ట్యాంకర్లను వినియోగించి పనులు నిర్వహించారు. దీనితోపాటు 77,550 వాటర్ కనెక్షన్లను పునరుద్ధరించారు.

### బాధితులకు నిత్యావసరాల కిట్లు పంపిణీ

వరద బాధితులకు పంపిణీ చేసే నిత్యావసర సరుకుల కిట్లను మంత్రులు, అధికారులతో కలిసి సీఎం చంద్రబాబు ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు. ప్రతి బాధితునికి రేషన్, ఆధార్ కార్డులతో పనిలేకుండా అందజేయాలని ఆదేశించారు. ఈ కిట్లను బాధితులకు చేరవేసేందుకు ఎన్టీఆర్, కృష్ణ జిల్లాలతో పాటు పొరుగున ఉన్న జిల్లాల నుంచి కూడా 1,100 ఎండీయూ వాహనాలను విజయవాడ తరలించారు. వరద తగ్గినందున డోర్ టు డోర్ వెళ్లే అవకాశం ఉందని, ప్రతి కుటుంబానికి 25 కేజీల బియ్యం, లీటర్ పామాయిల్, 2 కేజీలు ఉల్లిపాయలు, 2 కేజీలు బంగాళదుంప, కేజీ చక్కెర అందించాలని ఆదేశించారు. మొబైల్ రైతు బజార్లు ఏర్పాటు చేసి బ్లాక్ మార్కెటింగ్ లేకుండా అతి తక్కువ ధరకు కూరగాయలు విక్రయించేలా చర్యలు చేపట్టారు. ఇప్పటి వరకు 2,06,770 కుటుంబాలకు 6 రకాల వస్తువులతో కూడిన నిత్యావసర వస్తువుల కిట్లు పంపిణీ చేశారు.

### అగ్నిమాపక సిబ్బంది సాయంతో..

లోతట్టు ప్రాంత ప్రజల్ని సురక్షిత ప్రాంతాలకు తరలించడంపై అగ్నిమాపక శాఖ సిబ్బందిని ప్రభుత్వం సమాయత్తం చేసింది. సహాయక చర్యల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులు, సిబ్బందికి ప్రత్యేక మెళకువలు సూచించారు. ప్రమాదం పొంచి ప్రాంతాల్లో మొత్తం 13 సహాయక పడవల్ని అగ్నిమాపకశాఖ సిద్ధం చేశారు. అగ్నిమాపక అధికారులతోపాటు ఏడీఎఫ్ఓ-11, ఎస్ఎఫ్ఓ-27, ఫైర్‌మెన్, హెూంగార్డులు 168 మందిని తక్షణ సహాయానికి మోహరించారు. అంతేకాకుండా 100 ఫైర్ ఇంజన్లతో మొత్తం 50,434 గృహాలను క్లీన్ చేశారు. 100 వాటర్ పంపులతో 246.75 కిలోమీటర్లమేర రహదారులను శుభ్రం చేశారు.

### యుద్ధప్రాతిపదిక పారిశుద్ధ్య నిర్వహణ

పారిశుద్ధ్య నిర్వహణకు రాష్ట్రం నలువైపులనుండి పారిశుద్ధ్య కార్మికులను తరలించాలని అధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించడంతో అందుబాటు లోవున్న శానిటరీ వర్కర్లను విజయవాడకు తరలించారు. రాష్ట్రంలోని వేర్వేరు మునిసిపాలిటీల నుంచి దాదాపు 7,088 మంది కార్మికులు విజయవాడ వరద సహాయక చర్యల్లో పాల్గొన్నారు. మొత్తం 8,692 మెట్రిక్ టన్నుల చెత్తను సేకరించారు. 149 సచివాలయాలకుగానూ 83 సచివాలయాల్లో 100 శాతం క్లీనింగ్ ప్రక్రియ పూర్తి చేశారు. 458 కి.మీల రోడ్లకుగానూ 417 కి.మీల రహదారుల్లో శానిటేషన్ ప్రక్రియ పూర్తి చేశారు. అంటే 91.4 శాతం రహదారుల్లో పారిశుద్ధ్యపనులను పూర్తి చేశారు.

### శరవేగంగా విద్యుత్ పునరుద్ధరణ

వరద తీవ్రత తగ్గిన మరుసటి రోజునుంచే నగరంలో విద్యుత్ పునరుద్ధరణ పనులు మొదలయ్యాయి. కొన్ని సబ్ స్టేషన్లలో వరద నీరు తగ్గకపోవడంతో.. ఆయా ప్రాంతాల్లో విద్యుత్ షాక్‌లు చోటుచేసుకునే ప్రమాదం ఉండటంతో పునరుద్ధరణ పనులు కొంతమేర ఆలస్యమయ్యాయి.

### వ్యాధులు ప్రబలకుండా.. వైద్యసేవలు

వరద ముంపు ప్రాంతాల్లో ప్రతి రెండు సచివాలయాలకు ఆరుగురు స్పెషలిస్టు వైద్యులతో ప్రత్యేక వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు. ప్రస్తుతం ఉన్న ఆరోగ్య శిబిరాలకు ఇవి అదనం. ఒక్కో వైద్యశాల నుండి 42 మంది డాక్టర్లు, స్పెషలిస్టులు, పీజీ వైద్యుల సహాయక శిబిరాల్లో పాల్గొని తమ వంతు సాయం అందించారు. అంతేకాకుండా 18 అంబులెన్స్‌లను ఏర్పాటుచేసి 197 మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసింది ప్రభుత్వం. దాదాపు 8,369 మందికి ఓపీ సేవలతో పాటు... ఇప్పటివరకు 1,24,916 మందికి ప్రభుత్వం తరుపున వైద్యంసాయం అందించింది.

### రవాణా సహాయక చర్యలు

విపత్తుల నిర్వహణకు డ్రోన్లను వాడటం ప్రపంచంలోనే మొట్టమొదటి ప్రయత్నంగా చెప్పుకోవచ్చు. 10 కిలోల బరువు మోయగల డ్రోన్లను ఉపయోగించి దాదాపు లక్ష 30 వేలమందికి ఆహారపు పొట్లాలు, నీళ్లు, మందులు అందించారు. ఎన్డీఆర్ఎఫ్, ఎస్టీఆర్ఎఫ్ బోట్లు వరద సహాయక చర్యల్లో పాల్గొన్నాయి. 40 డ్రోన్లు వినియోగిస్తుండగా వాటిలో 20 సర్వేలెన్స్ సేవలకు, 20 పిచికారీ సేవల కోసం వినియోగించారు. ఇప్పటి వరకు డ్రోన్ల ద్వారా 3740 ట్రిప్పులతో సహాయక చర్యలు చేపట్టారు. డ్రోన్ల ద్వారా 1,23,751 మందికి మందులు, బిస్కెట్లు, వాటర్ బాటిళ్లు, పాలప్యాకెట్లు అందించారు. 392 ట్రాక్టర్లు, 191 ఉచిత బస్సులు, 42 చిన్న పెద్ద వాహనాలు, 13 జేసీబీలు, 14 క్రేన్లు, 186 లారీలు మొత్తం 838 వాహనాలను వినియోగించారు.

### ప్రభుత్వం తరపునే అంత్యక్రియలు

వరదల దాటికి ఇప్పటి వరకు 31మంది మృతి చెందారు. చనిపోయిన వారిని గుర్తించి వారి కుటుంబాలకు మృతదేహాలను అప్పగించాలని.. మృతదేహాల కోసం ఎవరూ రాకపోతే ప్రభుత్వం తరపునే గౌరవంగా అంత్యక్రియలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల పరిహారాన్ని ప్రభుత్వం తరపున ప్రకటించారు. అంతేకాక ఇప్పటి వరకు 108 పశువుల కళేబరాలను డిస్పోజ్ చేశారు.

- టి. నిర్మలా జ్యోతి

## ప్రజాసమస్యల సత్వర పరిష్కారానికి కృషి

- మంత్రి అచ్చెన్నాయుడు



టెక్కలి(చైతన్యరథం): ప్రజల సమస్యల సత్వర పరిష్కారానికి కృషి చేస్తామని రాష్ట్ర వ్యవసాయ, పశుసంవర్ధక, సహకార, మార్కెటింగ్, మత్స్యశాఖల మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. గురువారం ఉదయం శ్రీకాకుళం జిల్లా టెక్కలి నియోజకవర్గం నిమ్మాడ క్యాంపు కార్యాలయంలో ప్రజల నుండి మంత్రి అచ్చెన్నాయుడు వినతులు స్వీకరించారు. సమస్యలను వెంటనే పరిష్కరించాలని వివిధ శాఖల అధికారులకు మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశించారు.

## అంతర్జాతీయ మ్యాచ్‌ల నిర్వహణకు అనువుగా మంగళగిరి స్టేడియం

- అభివృద్ధి చేస్తామన్న ఏసీఏ అధ్యక్షుడు, ఎంపీ కేశినేని శివనాథ్

అమరావతి(చైతన్యరథం): మంత్రి నారా లోకేష్ సహకారంతో గుంటూరు జిల్లా మంగళగిరిలోని అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో స్పోర్ట్స్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తామని ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు, విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) పేర్కొన్నారు. గురువారం మంగళగిరిలోని అంతర్జాతీయ క్రికెట్ మైదానంలో ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ (ఏసీఏ) అపెక్స్ కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్రంలో క్రికెట్ అభివృద్ధికి పలు కీలక నిర్ణయాలు తీసుకున్నామని శివనాథ్ తెలిపారు. విశాఖలో ఉన్న అంతర్జాతీయ క్రికెట్ మైదానానికి తోడుగా మరో మైదానాన్ని నిర్మిస్తామని చెప్పారు. మంగళగిరిలోని క్రికెట్ స్టేడియంను అంతర్జాతీయ మ్యాచ్‌ల నిర్వహణకు వీలుగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. త్వరలోనే క్రికెట్ మైదానం వద్ద మౌలిక వసతుల కోసం నిధులు కేటాయించనున్నట్టు వివరించారు.



# వైసీపీ క్రిమినల్స్ నోటికి వచ్చినట్లు మాట్లాడితే ఖబడ్దార్

- ఎవరి స్క్రిప్టో చదివి బెంగళూరుకు తుర్రుమనడమే తెలుసు
- జగన్‌కు జనంపై ప్రేమ లేదు... శవరాజకీయం మాత్రమే వచ్చు
- శవాలు దొరకలేదంటే జనాలను చంపేసి వాలిపోవడం సైకో తత్వం
- అందుకే అనుచరుడు నందిగంతో బోట్లతో బ్యారేజ్ ధ్వంసానికి కుట్ర
- లక్షల మంది ప్రాణాలు తీసి ఆ బురదను ప్రభుత్వంపై జల్లాలనుకున్నారు
- బాధితుల వైపు చూడని ఆయన జైళ్లు, శవాల దగ్గరకు పరుగెత్తడం సిగ్గుచేటు
- జగన్‌రెడ్డి వ్యాఖ్యలపై ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ ధ్వజం

మంగళగిరి(చైతన్యరథం): శవ రాజకీయాలు చేసే వైసీపీ క్రిమినల్స్ నోటికి వచ్చినట్లు మాట్లాడితే చూస్తూ ఊరుకునేది లేదు ఖబడ్దార్ అంటూ టీడీపీ ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ హెచ్చరించారు. 2024 ఎన్నికల్లో జనం ఈడ్చి కొట్టి 11సీట్లకు పరిమితం చేసినా జగన్‌కు బుద్ధి రాలేదని ధ్వజమెత్తారు. మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో గురువారం విలేకరుల సమావేశంలో జగన్‌రెడ్డి వ్యాఖ్యలపై ఘాటుగా స్పందించారు. వరద బాధితుల పరామర్శకు మనసురాని జగన్‌రెడ్డి జైళ్లకు, శవాల దగ్గరకు మాత్రం పరుగులు పెడతాడు. ప్రజలు కష్టాల్లో ఉంటే తూతూ మంత్రంగా పరామర్శకు వచ్చి ఎవరో రాసి ఇచ్చిన స్క్రిప్టు చదివి బెంగళూరుకు తుర్రుమన్న అయనకు రాజకీయ పార్టీ అవసరమా? అని ప్రశ్నించారు.

### క్రిమినల్స్‌ను పరామర్శించడం.. ప్రభుత్వంపై బురద జల్లడమే పని

అనేకమందిని హత్యలు చేసి ఈవీఎంలను సైతం పగులగొట్టి జైల్లో ఉన్న పిన్నెల్లిని, అమరావతిలో సీసీ రోడ్లు తవ్వేసి కంకర అమ్ముకుని, అరటి చెట్లు నరికేసిన దుర్మార్గుడు, టీడీపీ కార్యాలయంపై దాడి చేసిన దుష్టుడు నందిగం వంటి వ్యక్తులను పరామర్శించడం దేనికి సంకేతం? సామాన్య ఫొటోగ్రాఫర్ అయిన నందిగం సురేష్‌కు ఐదేళ్లలో వందల కోట్లు ఎలా వచ్చాయి? గత ఐదేళ్లలో ఏ బోట్లలో అయితే ఇసుకను దోచుకున్నారో ఆ బోట్లతోనే బ్యారేజ్‌ను ఢీకొట్టేలా కుట్ర పన్నారు. లంక గ్రామాలను ముంచేసి వేల మంది ప్రజల ప్రాణాలు తీసి శవ రాజకీయం చేయాలనుకున్నారు. దుర్మార్గపు ఆలోచనలతోనే జగన్ నందిగం సురేష్‌తో ములాఖత్ అయ్యారని మండిపడ్డారు. తర్వాత బాలికపై లైంగిక వేధింపులకు పాల్పడి ఫోక్సో కేసులో అరెస్టు అయిన కోడుమూరు మాజీ ఎమ్మెల్యే సుధాకర్‌ను పరామర్శించాలనుకుంటున్నాడు. క్రిమినల్స్‌ను పరామర్శించడం.. ఇష్టం వచ్చినట్లు ప్రెస్ మీట్లలో మాట్లాడి బెంగళూరుకు వెళ్లి పడుకునే జగన్‌కు రాజకీయం అవసరమా? టీడీపీ కార్యాలయంపైకి దాడికి ప్రోత్సహించి అలాంటి క్రిమినల్స్‌కు పదవులు ఇచ్చిన జగన్‌రెడ్డిని ఏమనాలి? అని ప్రశ్నించారు. 164 సీట్లతో కూటమి గెలిస్తే ఆ గెలుపును జీర్ణించుకోలేక ఢిల్లీకి వెళ్లి



ధర్నా చేశారు. 36మందిని చంపారంటూ ఆరోపణలు చేశారు. సాక్ష్యాలు ఇవ్వమని హోంమంత్రి, చంద్రబాబు, లోకేష్‌లు డిమాండ్ చేస్తే బెంగళూరుకు పారిపోయాడు. 2019 నుంచి 2024 వరకు బుడమేరు ఆక్రమణకు గురి కావడం వల్ల వరద పోటెత్తింది. ఈ వరదల నుంచి ప్రజలను కాపాడాలని మేము ప్రయత్నిస్తుంటే మరో వైపు ఇసుక బోట్లను విడిచిపెట్టి బ్యారేజ్‌ను కూల్చి ప్రజల ప్రాణాలు తీయాలనుకున్నారు. చేస్తే శవరాజకీయం.. శవాలు దొరక్కుంటే జనాలను చంపేసి శవ రాజకీయం చేయడమే జగన్‌రెడ్డికి తెలిసిన విద్య అని ధ్వజమెత్తారు.

### నేరగాళ్ల ముఠా అధినేత జగన్‌రెడ్డి

బోట్లకు ఉన్నవన్నీ వైసీపీ రంగులే... దేశంలో క్రిమినల్స్ అందరూ ఒక సంఘంగా ఏర్పడి దానికి అధినాయకుడిగా జగన్‌రెడ్డిని ఎన్నుకుని వైసీపీ పార్టీ పెట్టారు. గత ఐదేళ్లు ఈ క్రిమినల్స్ అందరూ చేయని దందాలు, చేయని అకృత్యాలు లేవు. హత్యలు, లైంగిక వేధింపు లతో పాటు అనేక అకృత్యాలకు తెగబడ్డారు. ఇలా దందాలు చేసి వందల కోట్ల ఆస్తులను నందిగం సురేష్ కూడబెట్టారు. లెక్కలేనన్ని కార్లు, హైదరాబాద్ పరిసరాల్లో అనేక చోట్ల భూములను కొన్నాడు. ఎంపీగా ప్రజలకు ఏం చేశాడని నందిగం సురేష్‌పై బయోపిక్ తీస్తున్నారో అర్థం కావడం లేదు. ఎక్కడైనా ఒక క్రిమినల్ దొరికాడంటే వాడి వెనక బ్యాక్ గ్రౌండ్ వైసీపీనే ఉంటుంది. ఇలాంటి వాళ్ల పరామర్శలకు వచ్చి చంద్రబాబు గురించి మాట్లా దానికి జగన్‌రెడ్డికి సిగ్గుండాలని మండిపడ్డారు. చంద్రబాబు మీద రాళ్ల దాడి చేయడమే కాకుండా తిరిగి ఆయనపైనే అక్రమంగా 307 కేసు పెట్టారు. పాదయాత్రలో ఉన్న నారా లోకేష్‌పై ఎన్నో అక్రమ కేసులు పెట్టారు. ఇన్ని అకృత్యాలకు ఒడిగట్టిన మీకు అసలు కేసుల గురుంచి మాట్లాడే అర్హత లేదు. జగన్‌రెడ్డిపై 31 క్రిమినల్ కేసులు ఉన్నాయి. ఇన్ని క్రిమినల్ కేసులు పెట్టుకుని రైతుల కోసం, యువత కోసం, రాష్ట్ర ప్రజల కోసం, రాష్ట్ర భవిష్యత్ కోసం అహర్నిశలు పనిచేస్తున్న చంద్రబాబుపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతావా? అసలు చంద్రబాబును అనడానికి నీకు ఉన్న అర్హత ఏంటి జగన్ రెడ్డి? నీది శవరాజకీయం అని నీ చెల్లే అంటుంది.. ముందు వెళ్లి ఆమెకు సమాధానం చెప్పు అని హితవుపలికారు. మీ క్రిమినల్ చర్యలన్నింటిపై చట్టబద్ధంగానే చర్యలు ఉంటాయి.. చట్టం తన పని తాను చేసుకుపోతుందని వ్యాఖ్యానించారు.

## ఏచూరి లేని లోటు పూడ్చలేనిది

**- స్పీకర్ అయ్యన్నపాత్రుడు**



అమరావతి(చైతన్యరథం): సీపీఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మృతి పట్ల శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఏచూరి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ప్రజల ఏచూరి చేసిన పోరాటాలు ఎప్పటికీ స్ఫూర్తిదాయకమన్నారు. ఆయన మరణం దేశ రాజకీయాలకు తీరని లోటని అభిప్రాయపడ్డారు. రాజ్యసభ ఎంపీగా, సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యునిగా, ఆర్థికవేత్తగా, సామాజిక కార్యకర్తగా దేశ ప్రజలకు ఏచూరి ఎనలేని సేవ చేశారన్నారు. తాను ఎంపీగా ఉన్నప్పుడు తనతో ఏచూరి సన్నిహితంగా ఉండేవారన్నారు. దేశంలో నీతివంతమైన పరిపాలన జరగాలని, అట్టడుగు వర్గాల జీవన ప్రమాణాలు పెరగాలని, దేశ అభివృద్ధి కోసం ఆలోచించే నాయకులు రాజకీయాలలోకి రావాలని, యువ నాయకత్వాన్ని ప్రోత్సహించాలని ఎప్పుడూ చెబుతూ ఉండేవారని అయ్యన్నపాత్రుడు గారు గుర్తు చేసుకున్నారు. ఆయన లేని లోటు పూడ్చలేనిదని స్పీకర్ అభిప్రాయపడ్డారు.

## పేదల కోసం ఏచూరి పోరాటాలు మరువలేనివి

**- కంభంపాటి రామ్మోహన్ రావు**



అమరావతి(చైతన్యరథం): సీపీఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మృతి దేశానికి తీరని లోటని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి కంభంపాటి రామ్మోహన్ రావు అన్నారు. ఏచూరి మృతి చాలా బాధాకరం. ఆయన జీవితాంతం బడుగు, బలహీన వర్గాలకు అండగా నిలిచారు. పేదల కోసం ఏచూరి చేసిన కృషి, పోరాటాలు ఎన్నటికీ మరువలేనిది. ఏచూరి మృతికి సంతాపం వెలిబుచ్చుతూ, ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానన్నారు.

## పేదల మనిషి సీతారాం ఏచూరి

**- యనమల రామకృష్ణుడు**

అమరావతి(చైతన్యరథం): సీపీఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి పేదల మనిషి అని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు అన్నారు. ఏచూరి మృతి దిగ్భ్రాంతి కలిగించిందన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానన్నారు. ఆయన మృతి తనను కలిచివేసిందన్నారు. ఏచూరి నిత్యం ప్రజా సమస్యలపై పోరాటం చేసేవారు. పేదల అభ్యున్నతి కోసం ముందుండి పోరాడారని యనమల పేర్కొన్నారు.



## అమరావతిలో భూ కేటాయింపుల పరిశీలనకు మంత్రివర్గ ఉపసంఘం

అమరావతి(చైతన్యరథం): సీఆర్డీఏ పరిధిలో వివిధ ప్రభుత్వ రంగ సంస్థలకు భూ కేటాయింపుల అంశాన్ని పరిశీలించేందుకు ఆరుగురు మంత్రులతో మంత్రివర్గ ఉప సంఘాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ ఉపసంఘంలో ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్, పురపాలకశాఖ మంత్రి పొంగూరు నారాయణ, గనులు,ఎక్సైజ్ శాఖల మంత్రి కొల్లు రవీంద్ర, స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి సంధ్యారాణి, పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేష్, పరిశ్రమలశాఖ మంత్రి టీజీ భరత్‌లు సభ్యులుగా ఉంటారు. కన్వీనర్‌గా పురపాలక శాఖ కార్యదర్శి, ప్రత్యేక ఆహ్వానితులుగా ఆయా శాఖల కార్యదర్శులు ఉండనున్నారు. గతంలో జరిగిన భూ కేటాయింపులపై సమీక్షించి, కేటాయించిన భూమి వినియోగంపై అంచనా వేసి అవసరమైన మార్పులను మంత్రుల కమిటీ సూచించనుంది. భూ కేటాయింపుల కోసం వివిధ సంస్థల అభ్యర్థనలను ఈ కమిటీ పరిశీలిస్తుంది. వివిధ రంగాలలోని ప్రపంచ స్థాయి సంస్థలను గుర్తించి అమరావతిలో ఏర్పాటు చేసేందుకు అవసరమైన సహకారం అందించనుంది. వివిధ సంస్థల భూ కేటాయింపు పురోగతిని మంత్రివర్గ ఉపసంఘం పర్యవేక్షించి ప్రభుత్వానికి తగు సిఫార్సులు చేయనుంది.

## వరద బాధితులకు సాయం హర్షణీయం

- టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య
- బీఎస్ఎస్ ఎంఎఫ్‌సీ, ఫొటోగ్రాఫర్స్‌కు అభినందన
- వెయ్యి మందికి నిత్యావసర సరుకుల పంపిణీ




విజయవాడ(చైతన్యరథం): వరద బాధితులను ఆదుకునేందుకు ముందుకువచ్చిన బీఎస్ఎస్ మైక్రో ఫైనాన్స్ కార్పొరేషన్, రాష్ట్ర ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్‌ను టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య అభినందించారు. విజయవాడ ఎన్జీవో హోంలో వెయ్యి మంది వరద బాధితులకు వారు సమకూర్చిన నిత్యావసరాలను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బాధితులను ఆదుకోవడానికి ప్రభుత్వంతో పాటు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావడం హర్షణీయమన్నారు.



ప్రజా సంక్షేమాన్ని కాంక్షించే చంద్రబాబు పిలుపుకు స్పందించి తమ వంతుగా సహాయం అందించడాన్ని ప్రశంసించారు. కంపెనీ సోషల్ రెస్పాన్సిబిలిటీ(సీఎస్ఆర్) కింద పెద్ద పెద్ద పరిశ్రమలు ముందుకు వచ్చి బాధితులకు అండగా నిలబడాలని కోరారు. వరదల దాటికి ఎన్నో కుటుంబాలు వీధిన పడివందల కోట్లనష్టం వాటిల్లిందని తెలిపారు. అనుభవజ్ఞుడైన ముఖ్యమంత్రి ఉండటం వల్లనే సహాయక చర్యలు వేగంగా జరిగి కోలుకున్నారని చెప్పారు. ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్‌సభ్యులు వరద బాధితులను ఆదుకోవడం కోసం బీఎస్ఎస్ మైక్రో ఫైనాన్స్ కార్పొరేషన్‌తో కలిసి ముందుకు రావడం చాలా గొప్ప విషయమన్నారు. పెద్దపెద్ద ధనవంతులు కూడా తమ సంపాదనలో కొంత ఆపన్నులను ఆదుకోవడానికి సాయం చేయాలని కోరారు.

# న్యాయవ్యవస్థపై 420 జగన్‌రెడ్డి విషపూరిత కుట్ర!

ఆర్థిక ఉగ్రవాది.. దేశంలోనే ముఖ్యమంత్రులుగా పనిచేసిన వారిలో అత్యంత సంపన్నుడి గా పేరుగాంచిన వ్యక్తి.. పదేళ్లుగా వివిధ కేసుల్లో బెయిల్‌పై తిరుగుతున్న ఏ1 జగన్‌రెడ్డి నేడు న్యాయవ్యవస్థపైనా విషపూరిత కుట్రకు తెరలేపాడు. ఆర్థిక నేరాలకు పాల్పడి లక్షల కోట్లు దండుకుని 16 నెలలు జైల్లో చిప్పకూడు తినేలా చేసిన న్యాయవ్యవస్థ పరువు, ప్రతిష్టలను మంటగలిపేందుకు ఎదురుదాడికి దిగాడు. ప్రజల్లో న్యాయవ్యవస్థపై నమ్మకం సన్నగిల్లేలా గోబెల్స్ ప్రచారానికి తెరలేపాడు. తాను ఒక్కడే ఉత్తముడనని.. న్యాయవ్యవస్థతో సహా మిగిలిన వారంతా దుర్మార్గులేననేలా ప్రజలను నమ్మించేలా విష ప్రచారానికి పూనుకున్నారు. తాను చేసిన తప్పులను ఎదుటివారికి ఆపాదించడంలో దిట్ట అయిన ఆయనకు తన తప్పులను ఎత్తిచూపే వారిపై ఎదురుదాడి, వ్యక్తిత్వ హననం చేయించడం వెన్నతో పెట్టిన విద్య. తనకున్న నేర చరిత్ర తన ప్రత్యర్థికి కూడా ఉండాలని కోరుకునే సైకో మనస్తత్వం ఆయనది. అందుకే తన ప్రత్యర్థికి లేనిపోని నేరాలను, అవినీతిని అంటగట్టే ప్రయత్నాలు నిత్యం చేస్తూనే ఉంటాడు. ప్రతిపక్షంలో ఉన్నా, అధికారంలో ఉన్నా తన తీరు లో ఎలాంటి మార్పు ఉండదని నేటికీ నిరూపిస్తూనే ఉన్నాడు.

తెలుగు రాష్ట్రాల్లో చంద్రబాబు పేరు తెలియని వ్యక్తులు ఉండరు. ముఖ్యమంత్రిగా సుదీర్ఘ అనుభవం ఉన్న వ్యక్తి చంద్రబాబు. 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా చేసిన ఆయన మరో సారి అధికారం చేపట్టి ఏపీకి విశేష సేవలందిస్తున్న నిస్వార్థ సేవకుడు, ప్రజానాయకుడు. ఆయన హయాంలో ప్రతి అభివృద్ధి కార్యక్రమంలోనూ అవినీతి జరిగిందని నిరాధార ఆరోప ణలు చేస్తూ అవినీతిని ఆపాదించే కుట్రలో భాగంగా అసంబద్ధ కారణాలతో కోర్టుల్లో కేసు లు వేయించడం జగన్‌రెడ్డికి అలవాటుగా మారింది. తన తండ్రి, తాను, తన కుటుంబం, అనుచరగణం ఇప్పటివరకు చంద్రబాబుపై 28 సందర్భాల్లో విచారణలు జరిపించారు. కానీ ఏ ఒక్క దానిలో కూడా దోషి అని తెలిపే ఆధారాలను చూపించలేక పోయారు. ఈ విధంగా తన ప్రత్యర్థిపై లేనిపోని ఆరోపణలతో దోచుకున్న డబ్బును ఎరవేసి వ్యవస్థలను మేనేజ్ చేసి నేరస్తులుగా చిత్రీకరించే ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. ఇలాంటి ప్రయత్నాలపై తాజాగా తెలంగాణ హైకోర్టు చెప్పుదెబ్బ కొట్టేలా తీర్పునిచ్చింది. చంద్రబాబుపై జగన్మోహన్‌రెడ్డి అండ్ కో నేరస్తుడు అని నిరూపించేలా పలుమార్లు చేసిన విఫలయత్నాలు అనేకం.

### కోర్టులను మేనేజ్ చేస్తున్నాడని చంద్రబాబుపై బురద

మనీలాండరింగ్, సీబీఐ, ఈడీ కేసుల్లో 16 నెలలు జైలు శిక్ష అనుభవించిన జగన్‌రెడ్డి బెయిల్‌పై బయటకువచ్చాడు. అప్పటినుంచి కేసులు ముందుకు కదలకుండా అడ్డుకుం టున్నది వాస్తవం కాదా? సీబీఐ కోర్టుకు విచారణకు హాజరుకాకుండా వ్యవస్థలను మేనేజ్ చేస్తున్నది నిజం కాదా? కోడికత్తి కేసులో కోర్టుకు విచారణకు హాజరుకాకుండా ఓ అమా యకుడిని ఐదేళ్ల పాటు జైలులో మగ్గబెట్టి వ్యవస్థలను మేనేజ్ చేయలేదా? దోచుకున్న డబ్బుతో వ్యవస్థలను మేనేజ్ చేస్తున్న జగన్‌రెడ్డి...తన అవ లక్షణాలను చంద్రబాబుకు అంట గట్టే ప్రయత్నాలు చేయడం కుట్రపూరితం అని తేలిపోయింది.

### చంద్రబాబు అక్రమ అరెస్టు... వ్యవస్థలను మేనేజ్ చేయడం కాదా?

2016- 2018 మధ్య చంద్రబాబు ప్రభుత్వం రాష్ట్రంలో యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ (స్కిల్ డెవలప్‌మెంట్) ఇస్తామంటూ రూ.3,300 కోట్లకు సీమెన్స్ సంస్థ- డిజైన్‌టెక్ సంస్థలు ఒప్పందం చేసుకున్నాయి. చంద్రబాబుపై బురదజల్లే ప్రయత్నంలో భాగంగా స్కిల్ డెవలప్‌మెంట్‌లో అవినీతి జరిగిందని 2019లో అధికారంలోకి వచ్చిన జగన్‌రెడ్డి ప్రభుత్వం అక్రమ కేసు పెట్టి అరెస్టు చేసి 53 రోజులు జైలులో పెట్టారు. అప్పుడు బెయిల్ రాకుండా వ్యవస్థలను మేనేజ్ చేసింది మీరు కాదా?

### జగన్‌రెడ్డి కేసుల వల్ల ఓ జడ్జి ప్రాణం బలి కాలేదా?

దేశంలోనే ముఖ్యమంత్రుల్లో అత్యంత సంపన్న ముఖ్యమంత్రిగా జగన్మోహన్‌రెడ్డి మొదటి స్థానంలో నిలిచారని ఏడీఆర్(అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్) 2023 ఏప్రిల్ 13న నివేదిక ఇచ్చిన మాట వాస్తవం కాదా? అధికారులను, కోర్టులను మేనేజ్ చేస్తూ గత ఐదేళ్లు టీడీపీ నాయకులపై అక్రమ కేసులు బనాయించిన మాట వాస్తవం కాదా? నీ అక్రమ సంపాదనలో భాగంగా నాంపల్లి సీబీఐ కోర్టు జడ్జి ఆత్మహత్య చేసుకున్న మాట వాస్తవం కాదా?

### ఆరేళ్లుగా వివేకా హత్య కేసును అడ్డుకుంటున్నది ఎవరు?

2019 మార్చి 15న వివేకానందరెడ్డి హత్య జరిగింది. అప్పటి ప్రతిపక్ష నేత



జగన్మోహన్ రెడ్డి సీబీఐ విచారణ జరిపించాలని గవర్నర్‌ను కలిసి విన్నవించారు. అదే జగన్‌రెడ్డి అధికారంలోకి తర్వాత విచారణ ముందుకు సాగకుండా అడ్డుపడిన విషయం వాస్తవం కాదా? చెల్లెలు, వివేకా కుమార్తె సునీత స్వయానా వ్యవస్థలను మేనేజ్ చేస్తున్నారని అన్న మాట వాస్తవంగా కాదా? వివేకా హత్య కేసులో ప్రధాన నిందితుడు సోదరుడు అవినాష్‌రెడ్డి ని సీబీఐ పోలీసులు అరెస్టు చేసేందుకు వస్తే అధికార దుర్వినియోగంతో అరెస్టు కాకుండా సీబీఐని అడ్డుకుంది మీరు కాదా? ఇది వ్యవస్థలను మేనేజ్ చేయడం కాదా? ఐదేళ్ల అరాచక పాలనలో వైసీపీ నేతలు, కార్యకర్తలు చేసిన తప్పులను కప్పిపుచ్చి కాపాడుకుంటూ రావడం వ్యవస్థలను మేనేజ్ చేయడం కాక ఇంకేమవుతుంది?

### చంద్రబాబుపై 28 కుట్రపూరిత విచారణలు

ముఖ్యమంత్రి చంద్రబాబుపై వైఎస్ కుటుంబం కుట్రపూరితంగా విచారణలు చేయించి ముద్దాయిగా నిలబెట్టేందుకు విఫలయత్నాలు చేసింది. 2004 నుంచి 2016 వరకు చంద్ర బాబు చేసిన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో అవినీతి జరిగిందని తప్పుడు ఆరోపణలతో వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి, వై.ఎస్. విజయమ్మ, వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి, విజయసాయిరెడ్డి, వైసీపీ సానుభూతిపరులు టి.శ్రీరంగరావు, ఏబీకే ప్రసాద్, పాల్వాయి గోవర్ధన్‌రెడ్డి తదితరులు కేసులు వేసి 28 విచారణలు చేయించారు. కానీ ఏ ఒక్క దానిలోనూ చంద్రబాబు తప్పు చేశారని ఒక్క సాక్ష్యాన్ని కూడా సమర్పించలేకపోయారు. హైదరాబాద్‌లో క్రీడాభివృద్ధి కోసం 2003లో చంద్రబాబు 850 ఎకరాల స్థలాన్ని ఐఎంజీకి ఇచ్చారని..అందులో అవినీతి జరి గిందని విజయసాయిరెడ్డి 2012లో హైకోర్టులో పిల్ దాఖలు చేశాడు. దీనిపైనా తాజాగా తెలంగాణ హైకోర్టు వైఎస్ కుటుంబం, జగన్‌రెడ్డి అండ్ కోకు చెంపపెట్టు లాంటి తీర్పు నిచ్చింది. చంద్రబాబు అవినీతికి పాల్పడ్డారని ఒక్క ఆధారం కూడా ఇవ్వలేకపోయిందని కోర్టు పేర్కొంది. ఇలా గతంలో చంద్రబాబుపై వైఎస్ కుటుంబం కక్షపూరితంగా, వ్యవస్థల ను తప్పుదోవ పట్టించేలా అనేక నేరారోపణలు చేసి ముద్దాయిగా నిలబెట్టే ప్రయత్నం చేసి బొక్కబోర్లా పడింది.

### చంద్రబాబుపై విచారణల తీరిది

| విచారణ | విచారణల సంఖ్య |
|---|---|
| సభా సంఘాల విచారణలు | 15 |
| మంత్రివర్గ సంఘాల విచారణలు | 3 |
| న్యాయ విచారణలు | 4 |
| సీబీ సీఐడీ విచారణలు | 1 |
| ఉన్నతాధికారుల విచారణలు | 5 |
| మొత్తం | 28 |

నిప్పుకు చెద పట్టదు అన్నది ఎంత నిజమో..చంద్రబాబుకు అవినీతి ఆపాదించాలనుకోవడం జరగదన్నది అంతే వాస్తవం. అవినీతి కేసుల్లో తన గురించి ప్రజలు మాట్లాడుకోకూడదు..తనను ఓ ఆర్థిక నేరగాడిలా చూడకూడదు అని అనిపించుకునేందుకు వ్యవస్థలను, నిజాయితీగల వ్యక్తులు, జడ్జిలు, సామాన్య ప్రజలు, ప్రతిపక్ష కార్యకర్తలు, నాయకులను బలితీసుకుంటూ ఈ రాష్ట్రానికి ఓ రావణాసురుడిలా తయారయ్యాడనేది అక్షర సత్యం. పదేళ్లుగా బెయిల్‌పై తిరుగుతున్న ఆయన కేసుల విచారణ వేగవంతమైతే శ్రీకృష్ణ జన్మస్థానానికి వెళ్లకతప్పదు. ఐదేళ్ల అరాచక పాలనలో ఎందరో అమాయకులను పొట్టన పెట్టుకున్న జగన్ రెడ్డికి వాళ్ల ఉసురు శాపమై వెంటాడక తప్పదు. తనను జైలుకు పంపిన వ్యవస్థల పరువు, ప్రతిష్టలను మంటగలుపుతున్న జగన్ రెడ్డి అండ్ కో అవే వ్యవస్థ ల చేతిలో శిక్షకు గురికాకా తప్పదు. జగన్‌రెడ్డి ఫేక్ ప్రచారం, గోబెల్స్ ప్రచారం మధ్య పెట్టడానికేనని రాష్ట్ర ప్రజలు అర్థం చేసుకునే రోజులు ఎంతో దూరంలో లేవు.

- ఎలీషా మంగినపల్లి

# రూ.10.60 కోట్ల ఇసుకలో రూ.100 కోట్ల దోపిడీనా?

- తట్ట కూడా తీయకుండానే కాకాణి ఆరోపణలు సిగ్గుచేటు
- ఆయనవి మొదటి నుంచి దుర్మార్గమైనవి ఆలోచనలే
- సోషల్ మీడియా చిలకగా బురదజల్లే ప్రయత్నాలు
- అత్యాధునిక టెక్నాలజీతో ఇసుక పాలసీ అమలు
- నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్



నెల్లూరు(చైతన్యరథం): పొదలకూరు మండలం సూరాయపాళెం ఇసుక రీచ్‌ను సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిలతో కలిసి నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా అజీజ్ మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇంకా ఇసుక పాలసీని ఖరారు చేయలేదని తెలిపారు. ప్రజలు ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో అత్యవసర ప్రాతిప దికన డ్రెడ్జింగ్ ద్వారా ఇసుకను అందుబాటులోకి తేవాలని నిర్ణయించినట్లు చెప్పారు. నెల్లూరు జిల్లాలో మూడు డీ సిల్టింగ్ పాయింట్లను అందుబాటులోకి తెస్తున్నట్లు తెలిపారు. నిన్నగాక మొన్న బోట్లను తీసుకొచ్చారు..పొక్లెయినర్లతో అడ్డగోలుగా తవ్వి తోలుకోవడం కాదు..బోట్ల ద్వారా డ్రెడ్జింగ్ తీసి ఇసుకను అందుబాటులోకి ఉంచుతారని వివరించారు.

### కేజీఎఫ్ తరహాలో దోచుకుని ఇప్పుడు విమర్శలా?

సూరాయపాళెం రీచ్ ద్వారా ప్రజలకు 8 లక్షల టన్నుల ఇసుక సరఫరాకు అనుమతి ఇచినట్లు పేర్కొన్న అజీజ్ ఈ ఇసుక విలువ రూ.10.60 కోట్లు అయితే రూ.100 కోట్ల దోపిడీ జరిగిందని కాకాణి దుర్మార్గపు ఆరోపణలు చేయడం సిగ్గుచేటన్నారు. రాష్ట్రంలోనే అతి తక్కువ ధరకు సూరాయపాళెం రీచ్‌లో డ్రెడ్జింగ్ చేయబోతున్నందుకు అభినందిం చాల్సింది పోయి విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందని మండిపడ్డారు. ఒక్క తట్ట ఇసుక తీయకుండానే కాకాణి తన అలవాటు ప్రకారం బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని ధ్వజమెత్తారు. గతంలో ప్రతిపక్ష పార్టీ నాయకుడిగా నేను అనేక రీచ్‌లకు వెళ్లి అక్రమాలపై గుండెలు బాదుకుంటూ అరుస్తున్న రోజు ఈ కాకాణి ఎక్కడున్నాడో చెప్పాలని ప్రశ్నించారు. కేజీఎఫ్ 1, కేజీఎఫ్ 2, కేజీఎఫ్ 3 తరహాలో ఈ ప్రాంతంలోని సహజ వనరు లు మొత్తాన్ని ఆయన కొల్లగొట్టేశాడని ధ్వజమెత్తారు. జేబులోకి వస్తే మాటుండదు.. కడుపు లోకి పోతే సౌండ్ ఉండదనేలా ఉంది కాకాణి పరిస్థితి. సోమిరెడ్డి కుటుంబానికి విదేశాల్లో వెయ్యి కోట్ల అస్తులంటూ నకిలీ డాక్యుమెంట్లు సృష్టించాడు...ఆ కేసులో నేను సాక్షిగా కూడా ఉన్నాను. అటువంటిదే ఇసుక రీచ్‌పై ఆరోపణలని ఖండించారు.

### సమగ్రమైన వ్యవస్థతో ఇసుక పాలసీ

ఇది చంద్రబాబు ప్రభుత్వ మని, సర్వైలెన్స్‌తో ప్రపంచంలో ఎక్కడ నుంచైనా పర్యవేక్షించేలా వ్యవస్థను అందుబాటులోకి తేబోతున్నారని వివరించారు. ఇంత సమగ్రమైన వ్యవస్థతో ఇసుక పాలసీ వస్తుంటే దోపిడీ...దోపిడీ అని విమర్శలు చేయడం దురదృష్టకరం. వరదల గురించి కూడా కాకాణి కామెంట్ చేయడం సిగ్గుచేటు. కనీసం విజయవాడ వైపే వెళ్లకుండా ఇక్కడ కూర్చుని నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నాడు. మొన్నటివరకు మంత్రిగా వెలగబెట్టా డు. కనీసం అక్కడికి వెళ్లి కొందరినైనా ఆదుకునే ప్రయత్నం చేయలేదని మండిపడ్డారు. మొన్న సోమిరెడ్డి విజయవాడకు వెళ్లి పలు కంపెనీల ప్రతినిధులతో రూ.2.97 కోట్ల సాయం ఇప్పించారు. అలాంటి మంచి పనులు చేయకుండా ఇక్కడ కూర్చుని సోషల్ మీడి యాలో చిలక పలుకులు పలికితే ఎలా నమ్ముతారని ప్రశ్నించారు. ప్రజలు అన్నీ గమనించే జగన్‌రెడ్డి అండ్ కోను తరిమేశారు. సోషల్ మీడియా చిలకగా మారిన కాకాణి పిచ్చి మాట లను వినవద్దని ప్రజలను కోరారు.

చైతన్యరథం

# బుడమేరు గట్లు మరింత పటిష్టం

- బోట్ల వెలికితీత పనులు ముమ్మరం
- మంత్రి నిమ్మల రామానాయుడు



విజయవాడ(చైతన్యరథం): భవిష్యత్‌లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా బుడమేరు గట్లను పటిష్టం చేస్తున్నామని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. బుడమేరుకు గండ్లు పడిన చోట గట్టు పటిష్టం చేసే పనులను గురువారం మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్‌లో వరద, పట్టిసీమ నీళ్లు సాఫీగా వెళ్లేలా, సీపేజ్‌ను అరికట్టేలా బుడమేరు గట్లను బలోపేతం చేస్తున్నామన్నారు. రాబోయే రోజుల్లో రిటైనింగ్ వాల్ కట్టి 35 వేల క్యూసెక్కులు ప్రవాహం సాఫీగా వెళ్లేలా గట్లు బలోపేతం చేస్తామన్నారు. ఆపరేషన్ బుడమేరు చేపట్టి బెజవాడ దుఃఖదాయని అనే పేరు లేకుండా చేస్తామని స్పష్టం చేశారు.

**ముమ్మరంగా పడవల తొలగింపు పనులు**

ప్రకాశం బ్యారేజీ వద్ద అడ్డుపడిన బోట్లను వెలికితీసే పనులు ముమ్మరంగా సాగుతున్నాయని మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. పడవల తొలగింపు పనులను ఆయన గురువారం పరిశీలించారు. డైవింగ్ టీమ్ నది లోపలకెళ్లి బోటును ముక్కలుగా కోస్తున్నారని చెప్పారు. పడవ దృఢంగా ఉండటం వల్ల కోత ఆలస్యమవుతోందని తెలిపారు. ఇప్పటివరకు ఒక బోటును 70 శాతం మేర కోశారని పేర్కొన్నారు. మరో 10 మీటర్ల వరకు కోయాల్సి ఉందని చెప్పారు. అది రెండు భాగాలయ్యాక బయటకు తరలించే పనులు ప్రారంభిస్తామని వివరించారు. గతంలో కచ్చులూరులో గోదావరిలో మునిగిన బోటును తొలగించిన అబ్బులును రప్పిస్తున్నామన్నారు. అబ్బులు టీమ్ వచ్చి బోట్లను బయటకు తీసే పని ప్రారంభిస్తుందని నిమ్మల రామానాయుడు చెప్పారు. విశాఖపట్నం నుంచి సీ లయన్ ఆఫ్‌షోర్ డైవింగ్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ నుంచి నిపుణులను రప్పించారు. కంపెనీ ప్రతినిధి సూర్య అక్షిత్ ఆధ్వర్యంలో ఎనిమిది మంది డైవర్లు బుధవారం ప్రకాశం బ్యారేజీ వద్దకు చేరుకుని బోట్ల తొలగింపునకు శ్రీకారం చుట్టారు.

# విద్యకు ఎన్డీఏ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత







- చదువుకుంటే ఏదైనా సాధ్యమే
- విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి
- గురుకులాల్లో విద్యార్థులు 100శాతం ఉత్తీర్ణత సాధించాలి
- మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి

విజయవాడ (చైతన్యరథం): విద్యకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తోందని, విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. గురువారం నాడు సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ ఇనిస్ట్యూట్స్ సెక్రటరీ ప్రసన్న వెంకటేష్ తో కలిసి మంత్రి ఎన్టీఆర్ జిల్లా మైలవరం మండలం, కుంటముక్కల, రెడ్డిగూడెం మండలం రంగాపురం బాలికల గురుకుల పాఠశాలలు సందర్శించారు. మొదటగా కుంటముక్కల పాఠశాలలో వరదలకు పడిపోయిన ప్రహరీ గోడ, మరుగుదొడ్లు, పాఠశాల పరిసరాలు పరిశీలించారు. కూలిపోయిన ప్రహరీ గోడను యుద్ధ ప్రాతిపదికన నిర్మించాలని అధికారులను ఆదేశించారు. గోడ నిర్మాణం పూర్తయ్యే లోపు రాత్రిపూట పాఠశాల వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం రెడ్డిగూడెం మండలం రంగాపురం బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థులతో కలిసి భోజనం చేసి వారితో ముచ్చటించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ......గురుకులాల్లో విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు. గురుకులాల్లో బాలికలకు డిగ్రీ, ఐటీఐ కోర్సులు అందుబాటులోకి తెస్తామన్నారు. చదువులో వెనుకబడిన విద్యార్థుల్ని గుర్తించి ప్రత్యేక తరగతులు నిర్వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. చదువు ఉంటే ఏదయినా సాధ్యమేనని, విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నతస్థాయికి ఎదగాలి. ప్రభుత్వం విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తుంది. కష్టపడి చదివి తల్లిదండ్రుల కలలు నెరవేర్చాలని మంత్రి డోలా శ్రీ బాబాలవీరాంజనేయస్వామి హితవు పలికారు.

# శానిటేషన్ పనులు దాదాపు పూర్తి

- సాధారణ స్థితికి వరద ముంపు ప్రాంతాలు
- మంత్రి నారాయణ వెల్లడి



విజయవాడ (చైతన్యరథం): విజయవాడలో వరద ప్రభావతి ప్రాంతాల్లో సాధారణ పరిస్థితి నెలకొంటోందని పురపాలక, పట్టణాభివృద్ధి శాఖల మంత్రి పొంగూరు నారాయణ అన్నారు. శానిటేషన్ ప్రక్రియ దాదాపు పూర్తి కావస్తోందన్నారు. ఎమ్మెల్యేలు బొండా ఉమామహేశ్వరరావు, కొలికపూడి శ్రీనివాసరావుతో కలిసి మంత్రి నారాయణ గురువారం వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించారు. పాయకాపురం, ఉడా కాలనీ, జర్నలిస్టు కాలనీ, కండ్రిక, ఆంబాపురంలో బాధితులను పరామర్శించి వారికి అందుతున్న సహాయక చర్యల గురించి అడిగి తెలుసుకున్నారు. పలు ప్రాంతాల్లో స్వల్పంగా ఉన్న వరద నీటిని బయటకు పంపింగ్ చేయడంపై అధికారులకు మంత్రి ఆదేశాలు జారీ చేశారు. పాయకాపురం నుంచి ముస్తాబాద్ వరకూ బుడమేరు ప్రవహించే మార్గాన్ని మంత్రి పరిశీలించారు. ఇళ్ల మధ్య ఖాళీ స్థలాల్లో నిల్వ ఉన్న నీటిని త్వరితగతిన బుడమేరులోకి తరలించేలా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. విజయవాడలో మొత్తం 32 డివిజన్లలో నీరు దాదాపు తగ్గిపోయిందని తెలిపారు. ఒకటి రెండు డివిజన్లలో వరద నీరు కొద్దిగా నిల్వ ఉందని చెప్పారు. నీటిని బయటకు పంపింగ్ చేసేందుకు అవసరమైన చోటా రోడ్లకు గండ్లు కొడుతున్నామని అన్నారు. శుక్రవారం సాయంత్రానికి మొత్తం నీరు బయటకు పంపింగ్ చేస్తామని వెల్లడించారు. అన్ని డివిజన్లలో శానిటేషన్ ప్రక్రియ దాదాపు పూర్తి కావస్తుందని అన్నారు. వరద ప్రాంతాల్లో సాధారణ పరిస్థితి వస్తోందని మంత్రి నారాయణ పేర్కొన్నారు.

## వరద బురద శుభ్రం చేసేందుకు
# ఫైరింజన్ల ఉపయోగం భేష్



- ఇది అద్భుతమైన ఆలోచన
- వరద ప్రాంతాల్లో ఆరోగ్య సంరక్షణ చర్యలు బాగున్నాయి
- వైద్య ఆరోగ్యశాఖాధికారులతో భేటీలో కేంద్ర వైద్య బృందం సంతృప్తి
- వ్యాధులు ప్రబలకుండా మరిన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచన

అమరావతి (చైతన్యరథం): వరద ముంపు ప్రాంతాల్లో వీధులు, కాలనీలు, ఇళ్లలో వచ్చిపడ్డ బురదను శుభ్రం చేయడానికి ఫైరింజన్లు ఉపయోగించాలనే ఆలోచన రాష్ట్ర ప్రభుత్వానికి రావడం అద్భుతమని కేంద్ర వైద్యబృందం ప్రశంసించింది. వరద ప్రభావిత ప్రాంతాల్లో గత కొన్ని రోజులుగా కేంద్ర ప్రభుత్వం పంపిన వైద్య బృందం పర్యటిస్తోంది. కేంద్ర ప్రభుత్వంలో వివిధ వైద్య, ఆరోగ్య విభాగాల్లో నిష్ణాతులైన ఆరుగురు ప్రత్యేక వైద్యుల బృందం వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించింది. అక్కడ రాష్ట్ర ప్రభుత్వం వ్యాధులు ప్రబలకుండా చేపడుతున్న చర్యలు, హెల్త్ వర్కర్ల ఆరోగ్య సంరక్షణకు, ప్రజారోగ్య పరిరక్షణకు అవలంభిస్తున్న పద్ధతులను క్షేత్రస్థాయిలో పరిశీలించింది. అనంతరం సచివాలయంలో గురువారం రాష్ట్ర ప్రభుత్వ ఆరోగ్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎంటీ కృష్ణబాబుతో భేటీ అయింది. ఈ సందర్భంగా కేంద్ర వైద్య బృందంలోని వైద్యులు తాము క్షేత్ర స్థాయిలో పరిశీలించిన అంశాల గురించి ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో రాష్ట్ర ప్రభుత్వం, ఆరోగ్యశాఖ చేపడుతున్న చర్యలు, అవలంబిస్తున్నవిధానాలు సంతృప్తికరంగా ఉన్నాయని చెప్పింది.

వదర ప్రభావిత ప్రాంతాల్లో బురదలో కూరుకుపోయిన ప్రాంతాలను ఫైరింజన్లు ఉపయోగించి యుద్ధ ప్రాతిపదికన శుభ్రం చేయడం చూసి కేంద్ర బృందం ఆశ్చర్యపోయింది. ఇది ఒక వినూత్నమైన అద్భుతమైన ఆలోచన అని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశంసించింది. వరద ప్రభావిత ప్రాంతాల్లో అంటు రోగాలు ప్రబలకుండా ప్రస్తుతం చేపడుతున్న పద్ధతులకు అదనంగా మరికొన్ని ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కేంద్ర వైద్య బృందం సూచించింది. ఈ బృందంలో నేషనల్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ సంస్థలో ఎంటమాలజీ విభాగ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ రమేష్ చంద్ర, మంగళగిరిలోని ఎయిమ్స్ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ ఎం.రాజేంద్రప్రసాద్, డాక్టర్ స్మితా సింఘాల్, డాక్టర్ సత్యనారాయణన్, హైదరాబాద్‌కు చెందిన డాక్టర్ వరుణ్ వి.గైకీ ఉన్నారు.

# ప్రభుత్వాసుపత్రుల్లో మార్పు మొదలయింది

- ప్రజలకు విశ్వాసం కలిగించేలా పూర్తి ఫలితాలు సాధించాలి
- లక్ష్యసాధనలో అలసత్వాన్ని సహించేది లేదు
- 30 అంశాల ప్రణాళిక అమలుపై సమీక్షలో మంత్రి సత్యకుమార్



అమరావతి (చైతన్యరథం): గత నెల రోజులుగా సర్వ జన ఆసుపత్రుల నిర్వహణను మెరుగుపర్చడానికి చేపట్టిన చర్యలతో మార్పు మొదలయ్యిందని, ఆశించిన మేరకు పూర్తి ఫలితాల్ని సాధించడానికి, ప్రజల్లో ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల విశ్వాసాన్ని పెంపొందించే ఈ ప్రయత్నాన్ని చిత్తశుద్ధితో కొనసాగించాల్సి ఉందని రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖల మంత్రి సత్యకుమార్ యాదవ్ ఉద్ఘాటించారు. ప్రభుత్వ ఆసుపత్రుల మెరుగైన నిర్వహణ కోసం గత నెల 13న విడుదల చేసిన 30 అంశాలతో కూడిన ప్రణాళిక అమలును ఈ నెల రోజులుగా అమలు చేసిన తీరును మంత్రి గురువారం సమీక్షించారు. మూడు గంటల పాటు సాగిన ఈ సమీక్షలో 17 ప్రభుత్వ సర్వ జన ఆసుపత్రుల సూపరింటెండెంట్లు, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు, కార్యదర్శి డాక్టర్ మంజుల, డిఎంఇ డాక్టర్ నరసింహం, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

సూపరింటెండెంట్లు ఇచ్చిన సమాచారం మేరకు ప్రభుత్వాసుపత్రుల నిర్వహణలో స్వాగతనీయమైన మార్పు మొదలయ్యిందని, ఈ ప్రయత్నాన్ని కొనసాగించాలని, ఆశించిన ఫలితాల్ని సాధించడంలో ఎటువంటి అలసత్వాన్ని ప్రభుత్వం అంగీకరించదని మంత్రి సత్యకుమార్ స్పష్టం చేశారు. ప్రభుత్వాసుపత్రుల్లోని డాక్టర్లు, ఇతర సిబ్బంది కష్టించి పనిచేస్తున్నా ప్రజల్లో పూర్తి స్థాయిలో విశ్వాసం కలగడంలేదని, ఈ లోటును వీలైనంత త్వరగా అధిగమించాలని మంత్రి సూచించారు. సమగ్ర మార్పు కోసం గత నెలలో ప్రకటించిన 30 అంశాల ప్రణాళికను పటిష్టంగా అమలు చేయాలని మంత్రి కోరారు.

మంత్రిత్వ శాఖ రూపొందించిన 30 అంశాల ప్రణాళిక మేరకు ఆయా ఆసుపత్రుల్లో గత నెల రోజులుగా చేపట్టిన చర్యల్ని సూపరింటెండెంట్లు వివరించారు. తక్కువ సమయంలో ఓపీ సేవల్ని అందించడానికి అదనపు ఓపీ కౌంటర్ల నిర్వహణ, సాయంకాలం కూడా ఓపీ సేవల్ని అందించడం, రోగులు, సందర్శకుల సమాచారం కోసం సైన్ బోర్డుల ఏర్పాటు, రక్త పరీక్ష, ఇతర పరీక్షల ఫలితాల్ని అదేరోజు సాయంత్రం 2-3 గంటల మధ్య అందించడం, ఆసుపత్రులకు వచ్చిన వారికి సహాయాన్ని అందించేందుకు ఫ్రంట్ డెస్క్‌ల ఏర్పాటు వంటి చర్యల్ని చేపట్టినట్లు మంత్రికి సూపరింటెండెంట్లు వివరించారు. వీటితో పాటు వివిధ పరీక్షల కోసం వాడే పనిముట్లు, యంత్రాల లభ్యత గురించి ఆడిట్ చేయించినట్లు, ఆసుపత్రుల ప్రాంగణాల్ని పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. గత నెల రోజులుగా చేపట్టిన చర్యలతో ఓపీ సేవలు అందుకున్న వారి సంఖ్య పెరిగినట్లు వారు తెలిపారు. రోగులు, వారి సహాయకుల నుంచి ఫిర్యాదులు అందుకునేందుకు ప్రతి విభాగంలోనూ ఫిర్యాదుల పెట్టెలను ఏర్పాటు చేయడంతో పాటు వారి నుంచి సేవల లభ్యతపై అభిప్రాయాల్ని తెలుసుకున్నట్లు కూడా వారు వివరించారు. రోగులకు అందించే ఆహార నాణ్యతపై నిఘా పెంచడంతో మంచి ఫలితాలు వస్తున్నట్లు కూడా వారు వివరించారు.

కాగా 30 అంశాల కార్యాచరణ ప్రణాళిక మేరకు మొదటి మూడు నెలల్లో చేపట్టాల్సిన చర్యలపై పూర్తిగా దృష్టిని కేంద్రీకరించి సత్ఫలితాలను సాధించాలని సూపరింటెండెంట్లను మంత్రి సత్యకుమార్ కోరారు. ఈ సమీక్షా సమావేశంలో సూపరింటెండెంట్లు వివరించిన ప్రగతిని క్షేత్ర స్థాయిలో పరిశీలించి నిర్ధారించేందుకు ప్రత్యేక విజిలెన్స్ బృందాల్ని పంపిస్తామని మంత్రి తెలిపారు. ఈ కార్యాచరణ ప్రణాళిక ప్రాధాన్యత దృష్ట్యా ప్రతి నెలా తాము కూడా సమీక్షిస్తామని మంత్రి చెప్పారు.

కొంత మంది సూపరింటెండెంట్లు అందించిన సమాచారాన్ని మంత్రి సత్యకుమార్ డ్యాష్ బోర్డులో పరిశీలించి నిర్ధారించుకున్నారు. ఫిర్యాదుల కోసం ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నంబరు 104 కొన్ని చోట్ల సరిగా పనిచేయడం లేదని అందిన సమాచారాన్ని, మంత్రి స్వయంగా ఆ నంబరుకు ఫోన్ చేసి నిర్ధారించుకుని, ఆ లోపాన్ని వెంటనే సరిదిద్దాలని మంత్రి ఆదేశించారు. కొంతమంది సూపరింటెండెంట్లు అందించిన సమాచారం నిక్కచ్చిగా లేదని ఎత్తిచూపారు. ఈ సమావేశంలో పలువురు సూపరింటెండెంట్లు ప్రతిపాదించిన వీల్ చైర్లు, స్ట్రెచర్లు, ఇతర పరికరాలు, సిబ్బంది అవసరాల్ని పరిశీలించి వాటి లభ్యత కోసం తగు చర్యల్ని చేపట్టాలని అధికారుల్ని సత్యకుమార్ యాదవ్ ఆదేశించారు.

రోగాల బారిన పడి ఎంతో ఆశతో,నమ్మకంతో ప్రభుత్వాసుపత్రులకు వచ్చే రోగులకు పూర్తి సంతృప్త స్థాయిలో సేవల్ని అందించే లక్ష్యంతో ఆసుపత్రుల నిర్వహణ జరగాలని ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు సూచించారు. 30 అంశాల ప్రణాళిక అమలును ప్రతి వారం సమీక్షించుకుని ప్రభుత్వం, ప్రజలు ఆశిస్తున్న మార్పు కోసం కృషి చేయాలని ఆయన సూచించారు.ఇప్పటికే మంజూరై ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి చర్యలు చేపడతామని ఆయన హామీ ఇచ్చారు.

# రోడ్ల మరమ్మతులు, నిర్మాణంలో మెరుగైన సాంకేతికత



- తక్కువ ఖర్చు, ఎక్కువ మన్నిక, త్వరితగతిన పూర్తవ్వాలి
- ఆర్ అండ్ బీ అధికారులతో సమీక్షలో సీఎస్

అమరావతి(చైతన్యరథం): రాష్ట్రంలో రోడ్ల పరిస్థితిపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) నీరబ్ కుమార్ ప్రసాద్ గురువారం సెక్రటరియేట్లో ఆర్ అండ్ బీ శాఖ అధికారుల తో సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో రోడ్ల దుస్థితి, నిధుల అవసరం, ప్రస్తుతం ఉన్న సమస్యలపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. రోడ్ల మరమ్మతులు, నిర్మాణంలో కొత్త, మెరుగైన సాంకేతికతను వినియోగించే విషయంపై సమీక్షలో చర్చించారు. తక్కువ ఖర్చుతో, ఎక్కువ మన్నిక ఉండేలా, త్వరితగతిన పూర్తి అయ్యేలా రోడ్ల నిర్మాణానికి అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. పాత పద్ధతిలో కాకుండా పలు రకాల మెటీరియల్స్, టెక్నాలజీ ఉపయోగించి రోడ్ల నిర్మాణం చేపడితే కలిగే ప్రయోజనాలపై ఆలోచించాలని సీఎం చంద్రబాబు తెలిపినట్లు వివరించారు. రోడ్ల అభివృద్ధి విషయంలో 3 అంశాలు దృష్టిలో ఉంచుకోవాలన్నారు. ముందుగా డ్రోన్ టెక్నాలజీ వినియోగించి ఎక్కడెక్కడ పునరుద్ధరణ చర్యలు చేపట్టాలో తెలుసుకోవాలన్నారు.. ప్రాధాన్యత క్రమంలో మొదట గుంతలు పూడ్చే పనులు వెంటనే చేపట్టాలని అధికారులను ఆదేశించారు. తర్వాత రోడ్లపై పడిన గండ్లను, తెగిపోయిన రహదారులను మరమ్మత్తు చేయాలన్నారు. మూడో అంశంగా రోడ్ స్టాటిస్టిక్స్ డేటా సేకరించాలన్నారు. సీఆర్డీఏ కమిషనర్ కాటమనేని భాస్కర్‌ను సంప్రదించి ఓఆర్ఆర్ నిర్మాణానికి అవసరమైన భూమి వివరాలు సేకరించాలని ఆదేశించారు. రాష్ట్రంలో రూ.58,874 కోట్లతో 105 ఆన్ గోయింగ్ ప్రాజెక్ట్ లు పురోగతిలో ఉన్నాయని ఈ సందర్భంగా సీఎస్‌కి అధికారులు తెలిపారు.

ఈ సమీక్ష సమావేశంలో ఆర్ అండ్ బి ప్రిన్సిపల్ సెక్రటరీ కాంతిలాల్ దండే, ఆర్ అండ్ బి ఈఎన్‌సి కే. నయీముల్లా, సీఈ ఎన్‌హెచ్ రామచంద్ర, ఏపీఆర్టీసీ ఎండీ శ్రీనివాస్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# 17 నుండి అక్టోబర్ 2 వరకు 'స్వచ్ఛతా హి సేవా'

- విజయవంతంగా నిర్వహించాలి
- అధికారులకు సీఎస్ నీరభ్‌కుమార్ ఆదేశం

అమరావతి (చైతన్యరథం): ఈ నెల17 నుండి అక్టోబరు 2వ తేదీ వరకూ రాష్ట్ర వ్యాప్తంగా స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాన్ని విజయవతంగా నిర్వహించాలని అధికారులను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి(సీఎస్) నీరబ్ కుమార్ ప్రసాద్ ఆదేశించారు. స్వచ్ఛతా హి సేవా కార్యక్రమానికి సంబంధించి గురువారం రాష్ట్ర సచివాలయంలో వివిధ డిపార్ట్‌మెంట్ల కార్యదర్శులతో రాష్ట్ర స్థాయి తొలి స్టీరింగ్ కమిటీ సమావేశం, జిల్లా కలెక్టర్లతో వీడియో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ ఈ పరిశుభ్రత ప్రచార కార్యక్రమం ఈనెల 17న ప్రారంభమై పక్షం రోజుల పాటు అక్టోబరు 2 గాంధీ జయంతి వరకూ నిర్వహించాలని చెప్పారు. ఇందుకు సంబంధించి సన్నాహక కార్యక్రమం ఈ నెల 14 నుండి ప్రారంభమవుతుందన్నారు. స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంపై జరిపే ప్రచారం ద్వారా పరిశుభ్రతను ప్రోత్సహించడంపై ప్రజల్లో అవగాహన కలిగించాలన్నారు. ఈ విషయమై అధికారులకు సీఎస్ దిశానిర్దేశం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో సామూహిక పరిశుభ్రత డ్రైవ్‌లను నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమ పర్యవేక్షణకు రాష్ట్ర స్థాయిలో సీఎస్ అధ్యక్షతన రాష్ట్ర స్టీరింగ్ కమిటీ, జిల్లా స్థాయిలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా కమిటీలు ఏర్పాటు చేస్తామన్నారు. పరిశుభ్రతపై ప్రచార కార్యక్రమాల పర్యవేక్షణకు ఒక నోడల్ అధికారిని నియమిస్తామని తెలిపారు. రాష్ట్ర, జిల్లా స్థాయిల్లో అన్ని శాఖలు ఈ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొనాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పౌరులను పెద్దఎత్తున భాగస్వాములను చేయాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పరిశుభ్రతను పెంపొందించడానికి స్వచ్ఛతా హి సేవా కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందని సీఎస్ పేర్కొన్నారు.

ఈ సమావేశంలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు జి.అనంత రాము, అనిల్ కుమార్ సింఘాల్, ఎం.టి.కృష్ణ బాబు, ముఖ్య కార్యదర్శులు శశిభూషణ్ కుమార్, కాంతిలాల్ దండే, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఎండి గంధం చంద్రుడు, తదితర అధికారులు పాల్గొన్నారు.



# ఆర్టీసీని బలోపేతం చేస్తాం

- ప్రయాణికులకు మెరుగైన సేవలే ప్రభుత్వ లక్ష్యం
- మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టీకరణ
- అద్దంకి డిపోలో కొత్త సూపర్ లగ్జరీ బస్సులను ప్రారంభించిన మంత్రి

అద్దంకి (చైతన్యరథం): ఆర్టీసీని మరింత బలోపేతం చేసి ప్రయాణికులకు మెరుగైన సేవలందించటమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. బాపట్ల జిల్లా అద్దంకి బస్సు డిపోలో గురువారం కొత్త సూపర్ లగ్జరీ బస్సులను మంత్రి గొట్టిపాటి ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి గొట్టిపాటి రవికుమార్ గ్యారేజ్ ఆవరణలో మొక్కను నాటారు అనంతరం కొత్త సూపర్ లగ్జరీ బస్సులను ప్రారంభించారు. అద్దంకి నుండి హైదరాబాద్ కు ఇప్పటికే రెండు సర్వీస్ లు ఉండగా మరో రెండు సర్వీసులు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ గత జగన్ రెడ్డి ప్రభుత్వంలో ఏపీఎస్ఆర్టీసీ వ్యవస్థ నిర్వీర్యమైందని, నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ప్రజలు సుఖవంతంగా ప్రయాణించేందుకు ఆర్టీసీకి నూతన బస్సులు సమకూరుస్తున్నారన్నారు. 13 లక్షల కిలోమీటర్లు తిరిగిన బస్సుల స్థానంలో కొత్త బస్సులు తీసుకువస్తామన్నారు. ఆర్టీసీ ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు హైదరాబాదు, బెంగుళూరు వంటి సుదూర ప్రాంతాలకు ప్రయాణించేందుకు అనువుగా అద్దంకి డిపోకు మరో 10 కొత్త బస్సులు సమకూర్చనున్నట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన మూడు నెలల కాలంలో రాష్ట్రం మొత్తం మీద 1500 కొత్త బస్సులు సమకూర్చామన్నారు. విద్యార్థులు, ప్రజలకు అద్దంకి డిపోలో కొన్ని బస్సు సేవలు త్వరలో పునరుద్ధరించనున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సహకారంతో అద్దంకి ఆర్టీసీ డిపోను అన్ని విధాలా అభివృద్ధి చేస్తామన్నారు. రానున్న రోజుల్లో అద్దంకి డిపోకు ఎలక్ట్రిక్ బస్సులు తీసుకురానున్నామని, డిపోను ఆదర్శ డిపోగా తీర్చిదిద్దడమే ఎన్డీఏ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు.

